
దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

A/c No. 136112010000101, IFSC No. UBIN0813613

Bank:Union Bank of India, Kanipakam

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## ఏపీ డీజీపీ గా హరీశ్ గుప్తా



**అమరావతి,మే 6 (వార్తాప్రభ) :** ఏపీ డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తాను ఈసీ నియమించింది. సీనియార్టీ జాబితాలోని ఐ పీ ఎస్ అధికారులు ద్వారకా తిరుమల రావు, మాదిరెడ్డి ప్రతాప్, హరీశ్ కుమార్ గుప్తా పేర్లను రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి పంపగా హరీశ్ గుప్తాను నియమించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. తక్షణమే ఆయన్ను బాధ్యతలు తీసుకోవాలని సూచించింది. ఈ రోజు సాయంత్రం 5 గంటలలోపు బాధ్యతలు తీసుకోవాలని ఈసీ ఆదేశాలు జారీచేసింది.


సంపుటి : 23 | సంచిక : 59 | ది.7-5-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


# వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా.. అవినీతి వందశాతం: నరేంద్ర మోదీ



**రాజమహేంద్రవరం,మే 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. 'గోదావరి మాతకు ప్రణామాలు.. ఈ నేల మీదే ఆదికవి నన్నయ్య తొలి కావ్యం రాశారు. ఇక్కడి నుంచే ఇప్పుడు కొత్త చరిత్ర లిఖించబోతున్నాం' అంటూ మోదీ తెలుగులో తన ప్రసంగం ప్రారంభించారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అవినీతిని జెట్ స్పీడ్‌తో పరిగెత్తించింది. అభివృద్ధి సున్నా..అవినీతి వందశాతం. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని పూర్తిగా తిరస్కరిస్తారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే ప్రభుత్వం ఉండాలి. వైసీపీ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. ఈ రాష్ట్రం ప్రతిభావంతులైన యువతకు నెలవు. టెక్నాలజీలో ఏపీ యువత శక్తిని ప్రపంచం గుర్తించింది. దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో రాష్ట్రం కూడా అంతే స్పీడ్‌తో అభివృద్ధి చెందాలి. కానీ, కేంద్ర ప్రాజెక్టుల అమలును రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేసింది. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలి. పదేళ్ల క్రితం దేశాన్ని కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు చేసింది. ఈడీ.. ఈడీ.. అంటూ ఇండియా కూటమి గగ్గోలు పెడుతోంది. కాంగ్రెస్ నేతల వద్ద గుట్టల కొద్దీ డబ్బు బయట పడుతోంది. ఆ పార్టీ నేతల డబ్బును మెషీన్లు కూడా లెక్కపెట్టలేక పోతున్నాయన్నారు.

**మూడు రాజధానుల పేరిట ఏపీని లూటీ చేశారు..** "మూడు రాజధానులు చేస్తామన్నారు.. చేయలేదు కానీ, మూడు రాజధానుల పేరిట ఏపీని లూటీ చేశారు. ఏపీలో మద్యం నిషేధిస్తామని అధికారంలోకి వచ్చిన వైసీపీ.. గద్దె నెక్కిన తర్వాత మద్యం సిండికేట్‌గా తయారైంది. వైకాపా ప్రభుత్వానికి అవినీతి నిర్వహణ తప్ప రాష్ట్ర ఆర్థిక నియంత్రణ తెలియదు. రాష్ట్ర ఖజానాను వైసీపీ ఖాళీ చేసింది. పోలవరం కోసం కేంద్రం రూ.15వేల కోట్లు ఇచ్చింది. కానీ, ఆ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసింది. రైతుల ఆశలపై వైసీపీ ప్రభుత్వం నీళ్లు చల్లింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం సహా ఏపీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. రాజధానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇవ్వాలనుకుంది. కానీ, కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందుకోలేక పోయింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక చరిత్ర ఉన్న భూమి. రాముడి చరిత్రను సినిమాల ద్వారా ఎన్టీఆర్ ఇంటింటికీ తీసుకెళ్లారు. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠను కాంగ్రెస్ బహిష్కరించింది. ఆ కార్యక్రమానికి వచ్చిన ఒక నేతను కాంగ్రెస్ బహిష్కరించింది. దిల్లీ- ముంబయి కారిడార్ మాదిరి విశాఖ-చెన్నై కారిడార్ నిర్మాణం చేపడతాం. విశాఖ-చెన్నై కారిడార్‌తో కాకినాడ పోర్టుకు సరకు రవాణా సులభతరం అవుతుంది. చెన్నై-కోల్‌కతా హైవే, రాజమహేంద్రవరం విమానాశ్రయం ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మారుస్తాయి. ఏపీకి మోదీ గ్యారంటీ, చంద్రబాబు నేతృత్వం, పవన్ విశ్వాసం ఉన్నాయి. కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కూటమికి ఓటేయండని మోదీ విజ్ఞప్తి చేశారు.

**దేశానికి గుండె ధైర్యం మోదీ: పవన్ కల్యాణ్..** అయోధ్యకు శ్రీరామచంద్రుడిని తీసుకొచ్చిన మహానుభావుడు నరేంద్రమోదీ అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. భారత సమాజానికి గుండె ధైర్యమే మోదీ అని కొనియాడారు. పదేళ్ల పాలనలో శత్రువులు భారత్‌వైపు కన్నెత్తి చూడాలంటే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. " భారత్ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి ప్రధాని మోదీ. ఆయన గొంతెత్తితే దేశంలో అణువణువూ స్పందిస్తోంది. కేంద్ర పథకాలను వైకాపా తన పథకాలుగా చెప్పుకొంటోంది. కేంద్ర పథకాలను జగన్ అందిపుచ్చుకోలేకపోయారు. ఐదు కోట్ల మంది ప్రజలను హింసించారు. కేంద్రం ఇచ్చే ఇళ్లకు జగనన్న కాలనీలు అని పేరు పెట్టుకున్నారు. ఏపీలో లక్షలాది మంది యువత ఉన్నారు. దేశానికి జాతీయ జెండాను అందించిన నేల ఇది. మోదీ వికసిత్ భారత్ కలలో మేమూ భాగస్వాములవుతాం. గతంలో పద్మఅవార్డులు రాజకీయాలు చేసే వారికే వచ్చేవి. కానీ, మోదీ ప్రధాని అయిన తర్వాత అర్హులైన వారికే దక్కుతున్నాయని పవన్ అన్నారు.

# చంద్రబాబును నమ్మితే మరోసారి మోసపోవడం ఖాయం

- ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్తును నిర్ణయించేవి
- ఇప్పుడున్న పథకాలు కొనసాగాలంటే జగన్‌కు ఓటు వేయాలి
- చంద్రబాబు మోసాల చరిత్రను గుర్తు తెచ్చుకోవాలి
- చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమే



**రేపల్లె,మే 6 (వార్తాప్రభ) :** ఎన్నికలు సమీపిస్తుండడంతో సీఎం జగన్మోహన్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే బాపట్ల లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని రేపల్లెలో రోడ్ షోలో పాల్గొన్నారు. రేపల్లెలో ఉన్న అంబేద్కర్ సెంటర్ ఈ రోడ్ షోకు వేదికైంది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్క చేయకుండా తన కోసం తరలివచ్చిన జనాలకు కృతజ్ఞతలు తెలిపారు. మరో వారం రోజుల్లో జరగబోయే ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావన్నారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలని తెలిపారు. జగన్‌కు ఓటు వేస్తే ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయని, అదే చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపేనని పేర్కొన్నారు. చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమేనని జగన్ ఎద్దేవా చేశారు. సాధ్యం కాని హామీలను గుప్పించి మోసం చేస్తున్నారని, ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల దీవెనలతో తన 59 నెలల పాలనలో గతంలో ఎన్నడూ చూడని మార్పులు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. రూ. 2.70 లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కి, నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం తమదేనని అన్నారు. ఇక వైసీపీ సర్కార్ తీసుకొచ్చిన పథకాలను ఈ సందర్భంగా సీఎం మరోసారి గుర్తు చేశారు. అవ్వాతాతలకు ఇంటి వద్దకే రూ. 3 వేల పెన్షన్, ఇంటి వద్దకే పౌర సేవలు, ఇలా ఇంటికే వచ్చే పాలనగానీ, పథకాలుగానీ గతంలో ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. అలాగే అన్నదాతల సంక్షేమం కోసం చేపట్టిన రైతు భరోసా, పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్ వంటి వాటిని కూడా ప్రస్తావించారు. ఆటోలు, ట్యాక్సీలు నడుపుతున్న డ్రైవర్ల కోసం వాహన మిత్ర, నేతన్నల కోసం నేతన్న నేస్తం, మత్స్యకారులకు మత్స్యకార భరోసా, లాయర్లు లా నేస్తం ఇలా ప్రతిఒక్కరికీ ఏదో ఒక పథకం తీసుకొచ్చి ఆదుకున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు. ఇలా స్వయం ఉపా ధి రంగంలో ఇంత మందికి తోడుగా ఉంటున్న పరిస్థితి గతంలో ఎప్పు డైనా జరిగిన దాఖలాలు లేవన్నారు. అటు పేదల ఆరోగ్యాన్ని దృష్టి పెట్టుకుని ఆరోగ్యశ్రీని విస్తరించినట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు పేరిట ఇంగ్లీష్ మీడియం బడులు, గ్రామానికే ఫైబర్ గ్రిడ్, డిజిటల్ లైబ్రరీ, అక్కచెల్లెమ్మల కోసం దిశ యాప్ ఇలా గతంలో లేని ఎన్నో మంచి కార్యక్రమాలను తమ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచిపని కూడా గుర్తు రాదని జగన్ విమర్శించారు. ఆయన పేరు చెబితే ఒక్క మంచి పథకం కూడా పేదోడికి గుర్తు రాదని, ఇలాంటి చంద్రబాబు అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. ఆయన అధికారంలోకి వస్తే మాయలు, మోసాలు ఎలా ఉంటాయో 2014లో ఇచ్చిన ఈ పాంప్లెంట్ (2014 టీడీపీ మేనిఫెస్టో చూపిస్తూ) చూస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. అందులో పేర్కొన్న హామీలను ఈ సందర్భంగా జగన్ చదివి వినిపించారు. ఇందులో ఒక్క హామీ కూ డా చంద్రబాబు నెరవేర్చలేదని దుయ్యబట్టారు. మళ్లీ ఇప్పుడు పొరపా టున ఆయనకు ఓటు వేస్తే అప్పటి పరిస్థితినే వస్తుందని, జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు

# మానసిక వైకల్యంతో ఉన్న సైకో జగన్

- ప్రజలు చస్తున్నా చూస్తూ నవ్వుకునే వ్యక్తి జగన్
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తో ఐఏఎస్ లకే చిక్కులు ఇక సామన్యులకు చుక్కలే
- జగన్ దోచిన డబ్బులు ప్రజలకు చేరాలి
- సీమలో 198 ప్రాజెక్టులను జగన్ రద్దు చేశాడు
- పాణ్యం ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి మాట్లాడినందుకు తనపై కేసు పెట్టారని, ఏం చేసుకుంటారో చేసుకోండని చంద్రబాబు సవాల్
- జగన్ బొమ్మ ఉన్న పట్టాదారు పాసుపుస్తకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గెజిట్ ప్రతులను తగలబెట్టిన చంద్రబాబు



**పాణ్యం,మే 6 (వార్తాప్రభ) :** రాయలసీమలో పుట్టాను. రాయలసీమ బిడ్డను నేను. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభకు వచ్చారు. సూర్యుడు మిమ్మల్ని చూసి భయపడుతున్నారు. రాయలసీమ మనదే. గత ఎన్నికల్లో రాయలసీమలో 52 సీట్లకు గాను 49 సీట్లు సైకో గెలిచాడు. ఇప్పుడు 52కి 52 సీట్లు మనమే గెలవబోతున్నాం. రాయలసీమలో 3 సీట్లు మాత్రమే గెలిచారని ఎగతాళి చేశారు. కాని ఇప్పుడు జగన్ కి పులివెందలలో కూడా ఎదురగాలి వీస్తుందని ఫ్రస్టేషన్ కి వచ్చేశాడు. జగన్ కు కోసం వస్తే ఒకప్పుడు టివి పగులగొట్టేవాడంటా ఇప్పుడు ఈ ఫ్రస్టేషన్ లో ఎంత మందిని బలితీసుకుంటారో తెలియదు. సైకో జగన్ ని నమ్మినందుకు ప్రజలు మోసపోయారు, నష్టపోయారు. ప్రజల్లో బాధ, కసి, ఆవేదన, ఆగ్రహాన్ని మే 13న పోలింగ్ బూత్ లో టిడిపికి ఓటు వేసి వైసీపీని భూస్థాపితం చేయాలి.

**తల్లి, చెల్లికి గౌరవం ఇవ్వని జగన్ మహిళలకు గౌరవం ఇస్తాడా?..** అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి, గూండాగిరిని అణచివేయడానికి, మళ్లీ పోలవరం కట్టి రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి, అమరావతిని కట్టి ప్రజానీకానికి ఉద్యోగాలు ఇవ్వడానికి కూటమి కలిసిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. టిడిపి ప్రభుత్వంలో అన్ని ప్రాజెక్టుల పనులు పరిగెత్తించాం. కాని జగన్ 5 ఏళ్లు అన్ని ప్రాజెక్టుల పనులను అటకెక్కించాడు. జగన్ ఒక అహంకారి, ఒక సైకో, ఒక విధ్వంసకారుడు, ఒక దోపిడీదారుడు. నార్సి విధానం అనే రోగం జగన్ కు ఉంది. అంటే వాళ్లు చెప్పిందే వినాలి, ఎదురుతిరిగితే వాళ్ల మీద దాడి చేస్తారు, చంపేస్తారని జగన్ అదే విధానం అమలు చేస్తున్నారని ఒక డాక్టర్ చెప్పారు. గతంలో ఇదే మానసిక స్థితితో ఉన్న హిట్లర్, బిన్ లాడెన్, ఆఫ్ఘనిస్థన్ తాలిబన్లు, నార్త్ కొరియాలో కిమ్ లు, ఇప్పుడు కిమ్ తాత జిమ్ జగన్ ది కూడా ఇదే పరిస్థితి. చెప్పిన అబద్ధం చెప్పకుండా చెబుతూ అందరిని మోసం చేస్తాడు. వీళ్లకు తల్లికి మీద ప్రేమ లేదు. మొన్నటి వరకు తల్లి వైసీపీ గౌరవ అధ్యక్షురాలు ఇప్పుడు తల్లి ఎందుకు కనపడటం లేదు? తల్లిని చూడలేని జగన్ రాష్ట్ర మహిళలను ఏం చూస్తారు? ఆస్థిలో సమాన హక్కు చెల్లిలు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెట్టారు. ఆయన చెల్లిలు దయాదాక్షిణ్యాలపై బ్రతకాలి. కక్షతీర్చుకోవాలి, ఆఖరికి చెల్లిలు కట్టుకున్న చీర గురించి జగన్ మాట్లాడుతున్నారు. ఆయన నాన్నతో పాటు పిల్లలను సైతం ప్రేమించరు. ఆఖరికి వాళ్లను వాళ్లు కూడా ప్రేమించుకోరు. ఇదే నార్సీ విధానం, మానసిక వైకల్యం అవునా కాదా?

**ఐదేళ్ల పాటు పరదాల మాటున దాటిన జగన్..** ఒక ఎంపీ జగన్ కు వ్యతిరేకంగా తిరగబడ్డాడని ఆయనపై సీఐడీ కేసులు పెట్టి పోలీస్ కస్టడీలో అతనిని కొడుతూ ఉంటే తాడేపల్లి కొంప నుంచి చూస్తూ బలే కొడుతున్నారు, ఇంకా కొట్టమని అంటున్నాడు ఈ సైకో. నంద్యాలలో ఏ కేసు లేకుండా నడిరాత్రి వచ్చి మిమ్మల్ని అరెస్ట్ చేస్తామన్నారని, ఎందుకు అని ప్రశ్నిస్తే సమాధానం లేదు. చివరకు నాకే దిక్కు లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? అదే నార్సి విధానం. బాబాయ్ ని గొడ్డలితో లేపెయ్యడం, గులకరాయి డ్రామా, కోడికత్తి నాటకం, తండ్రి లేని బిడ్డ అని చెప్పుకొని ఆ తరువాత తండ్రిని చంపిన వాళ్లకే ఎంపీ పదవి కట్టబెట్టారు. జగన్ దేవుడు కంటే గొప్పవాడు అని అనుకుంటారు. పాలించమని అధికారం ఇస్తే ఒక్క రోజు సెక్రటేరియట్ రాలేదు. ఇది నార్సీ విధానం. ఎన్నికల ముందు రాజధాని అమరావతి అని చెప్పి అధికారంలోకి వచ్చాక మూడు రాజధాని అంటూ మాటమార్చాడు. ఇది నార్సి విధానం కాదా? ఎమ్మెల్యే, ఎంపీలకే ఐదేళ్లు ఇంటర్వ్యూ ఇవ్వలేదు. ఐదేళ్లు పరదాలు, బార్ కేడ్లు కట్టుకొని తిరగాడు. అంతేకాదు ఆయన దారిలో పచ్చని చెట్లు కూడా ఉండకుండ నరికేశారు. ఆయనకు ప్రజలన్నా, చెట్లన్నా, పుట్లన్నా భయం. ఇప్పుడు మాత్రం ఎన్నికల కోసం వస్తున్నారు. ఐదేళ్లు మీడియా ప్రశ్నిస్తుందని కేసులు పెట్టారు. ఒక్క రోజు ప్రెస్ మీట్ పెట్టని వ్యక్తి సైకో. ప్రతిపక్షాలు మాట్లాడకూడదని జీవో నెం.1 తెచ్చారు. ఈ నార్సీ విధానం వలన ప్రజలు నష్టపోయారు.

**జే బ్రాండ్లతో జనాల ప్రాణాలను హరిస్తున్న జగన్..** ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదట కలెక్టర్ల సమావేశం పెట్టిన ప్రజా వేదికనే కూల్చి విధ్వంశానికి నాంది పలికారు. రూ. వేలకోట్లతో నిర్మించిన రాజధాని అమరావతిని చదలు పట్టించారు. రాయలసీమలో 198 ప్రాజెక్టులను రద్దు చేశారు. పోలవరాన్ని సర్వనాశనం చేశారు. ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేయకపోవడంతో కొట్టుకుపోయాయి. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరు బాగుపడలేదు. ప్రజల జీవన ప్రమాణాలు పెరగలేదు, ఆదాయం పెరగలేదు, ఖర్చులు పెరిగాయి. కాని జగన్ ఆదాయం పెరిగింది. గతంలో క్వార్టర్ రూ.60 ఇప్పుడు రూ.200 పెంచారు. రూ.140 జగ్గూభాయ్ జేబులోకి వెళుతున్నాయి. ఒకటి దాటితో కిక్క ఎక్కదు, రెండు తాగితే కడుపులో మంట, మూడోది తాడితే గోవిందా? నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణాలను తీస్తున్నారు. జగ్గుభాయ్ బ్రాండ్ తో శ్మశాలకు పంపిస్తున్నారు. మా ఆడబిడ్డల మంగళసూత్రాలు తెగుతున్నా, ప్రజలు చస్తూ ఉన్నా, చూస్తూ నవ్వుకునే వ్యక్తి జగన్.

**నన్ను చంపేందుకు కుట్ర చేసిన జగన్..** నన్ను కూడా చంపే కుట్ర చేశారు. 24 క్లోమోర్ మైన్స్ తో నా మీద బ్లాస్ట్ చేస్తే సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ఏడు కొండలు దిగివచ్చి నన్ను కాపాడారు. గులకరాయి కనపడదు, కాని దెబ్బ మాత్రం తగులుతుంది కాని ఆయనను హత్యా ప్రయత్నం నేను చేయించానని డ్రామాలాడారు. ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.1000, ఇప్పుడు రూ.5000కి పెరిగింది. రూ.4000 జగ్గూభాయ్ కి పోతుంది. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చంపేయాలని చూస్తున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు, కాలవలో పూడిక తియ్యలేదు, ఒక్క ప్రాజెక్టు కట్టలేదు. నార్సి విధానం అంటే ఇదే. జగన్ రెడ్డి దోచేసిన డబ్బులపై నేను క్యాష్ వార్ చేస్తున్నాను. ప్రజా మేనిఫెస్టోతో మీ ముందుకు వచ్చాను.

**భూమి మీది బొమ్మ జగన్ దా?..** భూమి మీదా? జగన్మోహన్ రెడ్డిదా? పట్టాదారు పాసుపుస్తకంపై జగనన్న భూహక్కు చట్టం అని జగన్ ఫోటో వేసుకున్నారు. ప్రజలకు వాళ్ల భూములు వాళ్ల ముత్తాతలు ఇస్తే జగన్ ఇచ్చినట్లుగా జగన్ బొమ్మ ముద్రించుకుంటున్నారు.

# చంద్రబాబు, ఎల్లో మీడియాపై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



**అమరావతి,మే 6 (వార్తాప్రభ) :** ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బహిరంగ సభలలో మాట్లాడుతున్న చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ బృందం కోరింది. ఈ మేరకు సోమవారం వెలగపూడి సచివాలయం నందు సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి సీఎం జగన్ పైన, రాష్ట్ర ప్రభుత్వంపైన కూటమి పార్టీలు విషాన్ని కక్కుతున్నాయని మల్లాది విష్ణు మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నానాటికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇసుక, మద్యం, గంజాయి, గొడ్డలి అంటూ బహిరంగ సభలలో నోటికొచ్చినట్లు మాట్లాడుతూ.. మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ ను ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ఈనెల 5 వ తేదీన బహిరంగ సభలలో టీడీపీ అధినేత చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరమని మల్లాది విష్ణు అన్నారు. బచ్చా అని, కొమ్ములు విరుస్తానంటూ తంబళ్లపల్లి సభలో.. అమ్మ మొగుడు అంటూ ధర్మవరం సభలో సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వీటిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదును అందజేసినట్లు చెప్పారు. అలాగే అభ్యర్థులను పోలుస్తూ.. పచ్చ పత్రికలలో వస్తున్న టీడీపీ పెయిడ్ ఆర్టికల్స్ పైనా ఈసీకి ఫిర్యాదును అందజేసినట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా కూటమి అభ్యర్థులతో కలవడంపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ అంశంపై ఇప్పటికే ఎంపీ అవినాష్ రెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదును అందజేసినట్లు తెలిపారు. అలాగే ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా, వాస్తవాలకు భిన్నంగా చేస్తున్న ఫేక్ సర్వే రిపోర్టులపైనా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు.

**రైతుల పట్ల బాబుకు చిత్తశుద్ధి లేదు..** రైతుల పట్ల చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మల్లాది విష్ణు ఆరోపించారు. పట్టాదారు పాస్ పుస్తకాన్ని చించి తగులబెట్టారంటేనే.. రైతాంగం పట్ల, వ్యవసాయం పట్ల బాబుకు ఉన్న గౌరవం అర్థమవుతోందన్నారు. వ్యవసాయం దండగ అంటూ గతంలోనూ ఇదేరీతిలో అన్నదాతలను బాబు అవమానించారని.. అమరావతి రైతులను సైతం మోసగించారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు బాబుకు ఏమాత్రం పట్టవని మల్లాది విష్ణు విమర్శించారు. ఒక్కసారైనా కేంద్ర పెద్దల వద్ద రాష్ట్ర ప్రయోజనాల గూర్చి ప్రస్తావించారా..? సమాధానం చెప్పాలన్నారు. కూటమికి ఓ అజెండా అంటూ లేదని.. ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడమే వారి ప్రధాన అజెండాగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక అప్పుల ఆంధ్రప్రదేశ్ అంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎఫ్ఆర్బీఎంకు లోబడే రాష్ట్ర అప్పులు ఉన్నట్లు కేంద్రమే పలు సందర్భాలలో స్పష్టం చేయడం జరిగిందన్నారు. అయినా మంచి చేస్తున్న ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని.. ఈ ఎన్నికలలో కూటమికి మరోసారి గట్టి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, వైసీపీ లీగల్ సెల్ సభ్యులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

# మహిళలపై వేధింపులు పాల్పడితే కఠిన చర్యలు

- మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి
- టిడిపి నేత మహిళపై వేధింపుల ఘటనపై మహిళా కమిషన్ సీరియస్



**విజయవాడ,మే 6 (వార్తాప్రభ) :** కంకిపాడు కు చెందిన టిడిపి నేత గుమ్మడి కిరణ్ మహిళపై వేధింపులు పాల్పడిన ఘటనపై మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఈ ఘటన కేసును సుమోటోగా స్వీకరించింది. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన ఘటనపై మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఈ ఘటన కేసును సుమోటోగా స్వీకరించింది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని, పూర్తి వివరాలు వెల్లడించాలని కృష్ణా జిల్లా ఎస్పీకి మహిళ కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి లేఖ రాశారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాజకీయం పేరిట ఇటీవల తెలుగుదేశం పార్టీ కి చెందిన కొంతమంది కీచకులు మహిళలపై చేస్తున్న అరాచకాలపై ఉక్కు పాదం మోపాలని, వారి భరతం పట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత మహిళ వివరాలపై గోప్యత పాటించాలని, రక్షణ కల్పించాలని సూచించారు.

# రాష్ట్రంలో ఐదేళ్లు సుస్థిర పాలన అందించాం : మంత్రి ఆర్.కె.రోజా



**నింద్ర,మే 6 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో ఐదేళ్లు సుస్థిర పాలన అందించామని, భారీ మెజారిటీ తో మళ్ళీ గెలిపిస్తే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహా రాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా పిలుపునిచ్చారు. నింద్ర మండలం శ్రీరాంపురం, కావనూరు, చవరంబాకం, కె.ఆర్.పురంలలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ మరోసారి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, నగరిలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నింద్ర మండలం శ్రీరాంపురం, కావనూరు, చవరంబాకం, కె.ఆర్.పు రం లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి రోజమ్మకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలుకగా, యువత జగనన్నకు రోజమ్మకు జేజేలు పలికి బ్రహ్మరథం పట్టారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, నగరి నియోజకవర్గంలో తాను గత ఐదేళ్ళలో అమలు చేసిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఎన్నికల ప్రచారంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు క్రియాశీల సభ్యులు, జే.సి.ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కమిటీ చైర్మన్లు, మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమికి మద్దతుగా ప్రచారం



**కాకినాడ రూరల్,మే 6 (వార్తాప్రభ) :** ఫిషింగ్ హార్బర్ పేటలో సిటీ కార్యదర్శి వాడరేవు లోవరాజు జనసేన పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సిటీ కార్యదర్శి లోవరాజు మాట్లాడుతూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి నానాజీని కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ని గెలిపించాలనిప్రజలను కోరారు. టిడిపి,జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చాక సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేలు ఆర్థిక సాయం ఇవ్వడం జరుగుతుందని మత్స్యకార సోదరులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలెపు కృష్ణ మాజీ ఎంపీటీసీ శ్రీను పాలెపు ఈశ్వర్ వాడరేవుమల్లేశ్వరరావు మెడ నూకరాజు బాలసుబ్రహ్మణ్యం ,శ్రీ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం ప్రకారం అర్హులైన నిరుపేద బాలలకు 25125 పాఠశాలల్లో ఉచిత సీట్లు

● ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు




**గుంటూరు,మే 6 (వార్తాప్రభ) :** విద్యాహక్కు చట్టం ప్రకారం, సెక్షన్ 12 (సి ) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్రంలోని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలో అర్హులైన తక్కువ ఆదాయము గల బడుగ వర్గాల నిరుపేద కుటుంబాల బాలలు, సామాజిక వర్గాల, అనాథ బాలలకు వారి బంగారు భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని 26 జిల్లాలకు సంబంధించి 25125 మంది బాలలకి రాష్ట్ర విద్యాశాఖ వారు ఉచితంగా ప్రవేశాలను కల్పించడం జరిగింది. వారికి పాఠశాలల యాజమాన్యాలు తప్పని సరిగా ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండా ప్రవేశాలు కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరంలో అత్యధిక సీట్లు గణనీయంగా పెరగడం చాలా అభినందించవలసిన విషయమని ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. బాలల హక్కుల కమిషన్ ఈ విద్యాహక్కు చట్టం పనితీరుపై విద్యా శాఖ సమన్వయంతో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సీట్ల కేటాయింపులో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి ప్రవేశాలు కల్పించాలని, ఉల్లంఘనకు పాల్పడిన విద్యాసంస్థలపై కమిషన్ ద్వారా కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారు. ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు మంగళగిరి లోని కమిషన్ కార్యాలయానికి ఈ ఇమెయిల్ apscpcr2018@gmail కు ఫిర్యాదు చేయవచ్చని అప్పారావు సూచించారు

# మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వంశీ కే మద్దతు



**గన్నవరం,మే 6 (వార్తాప్రభ) :** ఎన్ డి ఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుని గెలిపించాలని గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమలో ఉమ్మడి కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద వేణుబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ గన్నవరం నియోజకవర్గ నాయకులు పొలపాక విజయ్ మాదిగ, దొండపాటి శేఖర్ మాదిగ, లామ్ వాసు మాదిగ, కొమ-రవెల్లి ప్రసాద్ మాదిగ, పోరిటిగడ్డ దేవదాసు మాదిగ, చెల్లిమంత కోటేశ్వరరావు మాదిగ, ముస్తాబాద్ గ్రామం తెలుగుదేశం నాయకులు కొమరవల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం

● నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర, నాగారం, మే 6 (వార్తాప్రభ) :** మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 20వ వార్డులోని సాయి శ్రీజ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, సునీత మహేందర్ రెడ్డికి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా..

● ఆత్మీయ సమావేశంలో జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక



**పెడన,మే 6 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా వర్తక వాణిజ్య మండలి వై ఎస్ ఆర్ సిపి విభాగం అధ్యక్షులు మాత వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు నిర్వహించిన వై ఎస్ ఆర్ సిపి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం విజయవంత మైనది. పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల రమేష్ (రాము) సతీమణి కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమానికి అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ ఇటీవల కాలంలో కిరాణా వ్యాపారులపై ఎస్ ఈ బీ అధికారుల వేధింపులు ఎక్కువగా ఉన్నాయని నిషేధం లేని బెల్లం అమ్ముతున్న వ్యాపారులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వీరి వేధింపుల కారణంగా ఒక కిరాణా వ్యాపారి ఆత్మహత్య చేసుకున్నాడని ఒక్కో వ్యాపారస్తుడిపై మూడు నాలుగు కేసులు ఉన్నాయని డా. కొల్లూరి చిన్నా ఆవేదన వ్యక్తం చేశారు వ్యాపారస్తులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు. వివిధ రంగాల వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ హారిక దృష్టికి తీసుకురాగా మీ సమస్యలన్నీ పేపర్ మీద వ్రాసి ఇచ్చిన యెడల వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేసే ప్రయత్నం తప్పకుండా చేస్తామని అన్నారు.ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పెడన నియోజకవర్గం నుండి వై ఎస్ ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న మీ అందరికీ సుపరిచితులు కీర్తిశేషులు ఉప్పాల రాంప్రసాద్ తనయుడు ఉప్పాల రమేష్ (రాము) కు మద్దతునిచ్చి ఫ్యాన్ గుర్తుపై మీ పవిత్రమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో రాముని గెలిపించాలని కోరగా ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి విచ్చేసిన మున్సిపల్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ మాట్లాడుతూ నేను ఈరోజు ఉన్నత స్థాయిలో ఉంటానికి నా చిన్ననాటి మిత్రులు ఆర్యవైశ్యులని నా మనసులో వారి స్థానం పదిలమన్నారు. మీరందరూ వై ఎస్ ఆర్ సిపి మద్దతు ఇవ్వాలని కోరారు పెడన నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉప్పాల రాముని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండవసారి జగన్ ని చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాద్ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం లీగల్ సెల్ చైర్మన్ కొల్లా చంద్రశేఖర్, వైద్య శిబిరముల కమిటీ చైర్మన్ ఆత్మకూరి సురేష్ కుమార్ వర్తక వాణిజ్యమండలి వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ గుప్త కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం ఉపాధ్యక్షులు చిలకల బాలాజీ పట్టణ క్లాత్ అండ్ రెడీమేడ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు వర్తక వాణిజ్యమండలి ప్రధాన కార్యదర్శి కొల్లిపర శ్రీనివాసరావు పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టి మురళీకృష్ణ కోశాధికారి తాడేపల్లి కృష్ణ ప్రసాద్ ప్రముఖ వ్యాపారవేత్త గార్లపాటి జగన్ పట్టణ వై ఎస్ ఆర్ సిపి నాయకులు పువ్వాడ వెంకట సుబ్బారావు సోము రత్నం బాబు తమ్మన సంతోష్ పలువురు వ్యాపారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు రాబోయే ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి

● చంద్రన్న విజన్ కు అందరూ మద్దతు పలకాలి

● మడిచర్ల గ్రామం ఎన్నికల ప్రచారంలో టిడిపి, జనసేన, బిజేపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి శ్రీమతి యార్లగడ్డ జ్ఞానేశ్వరి





**హనుమాన్ జంక్షన్,మే 6 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, బాపులపాడు మండలం, మడిచర్ల గ్రామంలో గ్రామ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి ముందుగా స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మోసకార సంక్షేమం అమలు చేస్తూ అన్ని ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. నారా చంద్రబాబునాయుడు గొప్ప విజన్ ఉన్న నాయకుడని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. నిరుపేదలకు మరియు మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పెరిగిన ధరల భారం నుండి ఉపశమనం కలిగే విధంగా రూపకల్పన చేశారని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని భరోసానిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి యార్లగడ్డ వెంకట్రావును, గాజుగ్లాసు గుర్తుకు ఓటువేసి బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలశౌరిని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, దేవినేని సత్యనారాయణ, మోటూరు శ్రీనివాసరావు, పిడికిటి రాంబాబు, అజ్మీరా సూర్యనారాయణ, భూక్యా రాముడు, లావూరి చంద్రం, కంపసాటి రాజారావు, పటాపంచల గోపి, ఉమ్మడి పండు, కంపసాటి బాలయేసు మరియు టిడిపి, జనసేన, బిజెపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే అధికారం

● రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,మే 6 (వార్తాప్రభ) :** చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చక్కని పాలన అందిస్తోన్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 23వ డివిజన్ డోర్నకల్ రోడ్డు, తాడేపల్లి వారి వీధి, పీసపాటి వారి వీధులలో సోమవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో కలిసి గడప గడపకు వెళ్లారు. కూలీలు, వర్తక వ్యాపారస్తులు ఇలా ప్రతిఒక్కరినీ పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. 23వ డివిజన్ అంటేనే వ్యాపార సముదాయాలకు కేంద్ర బిందువని.. అటువంటి ప్రాంత అభివృద్ధిని గత తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మల్లాది విష్ణు అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీవినీ ఎరుగని రీతిలో ప్రాంత రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. వ్యాపారస్తులకు అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తూ.. ఈ ప్రభుత్వం బాసటగా నిలిచిందన్నారు. కోవిడ్ కష్ట కాలంలోనూ వ్యాపారస్తులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుకొచ్చిందని తెలిపారు.

**ప్రాంత సమగ్రాభివృద్ధికి విశేష కృషి..** తెలుగుదేశం హయాంలో ప్రతిపక్ష కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహించే డివిజన్లను పూర్తి నిర్లక్ష్యానికి గురిచేశారని మల్లాది విష్ణు ఆరోపించారు. కానీ ఈ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి విశేషంగా కృషి చేసినట్లు వివరించారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతం.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఓ మోడల్ డివిజన్ గా రూపుదిద్దుకుందన్నారు. చుండూరు వెంకటరెడ్డి మున్సిపల్ హైస్కూల్ నందు రూ. 1.50 కోట్ల 14వ ఆర్థిక సంఘం నిధులతో 10 అదనపు తరగతి గదులను నిర్మించుకున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. కర్నాటి రామ్మోహన్ రావు స్కూల్ ను సైతం ఆధునికీకరించినట్లు తెలిపారు. గోవిందరాజులనాయుడు వీధి, విష్ణువర్ధన్ రావు వీధి, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, నరసింహనాయుడు వీధి, రాజగోపాలచారి స్ట్రీట్, శివాలయం రోడ్డు, కలెక్టర్ బంగ్లా రోడ్డు, గవర్నర్ బంగ్లా రోడ్డు సహా 16 ప్రధాన రహదారులను నూతనంగా నిర్మించడం ద్వారా ఈ ప్రాంతంలో ప్రజారవాణా వ్యవస్థ ఎంతగానో మెరుగుపడిందన్నారు. అలాగే ఈట్ స్ట్రీట్, బీసెంట్ రోడ్డు సుందరీకరణతో ఈ ప్రాంతం నూతన శోభను సంతరించుకుందన్నారు. రూ. కోటి నిధులతో రాఘవ-య్య పార్కు., రూ. 35 లక్షలతో లెనిన్ సెంటర్ పార్కును అభివృద్ధి పరిచినట్లు వివరించారు. కనుకనే ఐదేళ్ల వ్యవధిలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో గట్టి నమ్మకం ఏర్పడిందని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు.

**ఐదేళ్లలో అక్షరాల రూ. 13.85 కోట్ల సంక్షేమం..** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నగదు బదిలీలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని మల్లాది విష్ణు పేర్కొన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా డివిజన్లో ప్రతి నెలా 399 మందికి ఇంటి వద్దకే ఠంఛన్ గా పింఛన్ అందజేయడం జరుగుతోందని మల్లాది విష్ణు తెలిపారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 448 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 1.51 కోట్లు., అమ్మఒడి పథకం ద్వారా 405 మంది తల్లులకు రూ. 1.19 కోట్లు., చేదోడు ద్వారా 37 మందికి రూ. 7.40 లక్షలు., ఈబీసీ నేస్తం ద్వారా 84 మందికి రూ. 21 లక్షలు., జగనన్న విద్యాదీవెన ద్వారా 320 మందికి రూ. 1.09 కోట్లు., వసతి దీవెన ద్వారా 294 మందికి రూ. 34 లక్షలు., కాపు నేస్తం ద్వారా 44 మందికి రూ. 14.85 లక్షలు., సున్నావడ్డీ పథకం ద్వారా 616 మందికి రూ. 20.99 లక్షలు., వైఎస్సార్ చేయూత ద్వారా 356 మందికి రూ. 2.42 కోట్ల సంక్షేమాన్ని డివిజన్ ప్రజలకు అందజేసినట్లు చెప్పారు.

**పేదల బిడ్డలు ఇంగ్లీష్ మీడియం చదువుకోకూడదా?** పేదల బిడ్డలు ఇంగ్లీష్ మీడియం చదువుకుంటుంటే కూటమి నేతలకు ఎందుకంత కడుపు మంట అని మల్లాది విష్ణు ప్రశ్నించారు. తెలుగు భాషను చంపేస్తున్నట్లు దుష్ప్రచారం చేయడం ఏమాత్రం సరికాదన్నారు. పేదలకు ఉన్నత విద్యను అందించాలని సీఎం జగన్ తపన పడుతుంటే.. ఉనికి కాపాడుకోవడానికి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని నిప్పులు చెరిగారు. కనీసం ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకి ఉన్న అవగాహన కూడా కూటమి నేతలకు లేకపోవడం శోచనీయమన్నారు.

**అమిత్ షా కుటుంబంపై దాడిని మరిచారా..?** చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో ఆటవిక రాజ్యం, అరాచక పాలన సాగిందని మల్లాది విష్ణు విమర్శించారు. మే 11, 2018 న తిరుపతిలో అమిత్ షా పై జరిగిన దాడే ఇందుకు నిదర్శనమన్నారు. కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనానికి వచ్చిన అమిత్ షా కాన్వాయ్ ను వెంబడించి మరీ ఆనాడు టీడీపీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడికి తెగబడ్డారని గుర్తుచేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, అమిత్ షా కాన్వాయ్ పై జరిగిన దాడికి చంద్రబాబే బాధ్యత వహించాలని ఆనాడు మాట్లాడిన బీజేపీ ప్రతినిధులు.. మరలా ఏముఖం పెట్టుకుని బాబుతో కలిసి ఎన్నికలకు వెళుతున్నారని ప్రశ్నించారు. బాబు అవినీతిపై ఆనాడు మోదీ సైతం మాట్లాడలేదా..? సమాధానం చెప్పాలన్నారు. జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టును కమీషన్ల కోసం టేక్ ఓవర్ చేసి, ఒక ఏటీఎంలా వాడుకున్నారని సాక్షాత్తూ ప్రధాని అనేక సందర్భాలలో విమర్శించినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు.

**చంద్రబాబు అంటేనే మోసం, దగా, కుట్ర, వంచన** చంద్రబాబు అంటేనే మోసం, దగా, కుట్ర, వంచన అని మల్లాది విష్ణు విమర్శించారు. సీఎం జగన్ సభలకు వస్తున్న అపూర్వ ప్రజాదరణ చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములకు సంపూర్ణ భద్రత కల్పించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వక్రీకరించి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా అధికారంలోకి వస్తే భూములు లాక్కుంటారని తెలుగుదేశం చేస్తున్న తప్పుడు ప్రచారంపై ఎన్నికల సంఘం కొరడా ఝులిపించిందని మల్లాది విష్ణు తెలిపారు. తప్పుడు వార్తలతో రైతులను, ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న ఘటనలపై చర్యలు తీసుకోవాలని సీఐడీని ఆదేశించిందన్నారు. చంద్రబాబు, నారా లోకేష్ పన్నాగం ప్రకారమే కుట్రకు తెరదీసినట్లు నిర్ధారించిన సీఐడీ.. ఏ1గా చంద్రబాబు, ఏ2గా లోకేష్ పేర్లను చేర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. టీడీపీ నేతల దిగజారుడు రాజకీయాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అలాగే చంద్రబాబు బోగస్ వాగ్ధానాలను ప్రజలెవ్వరూ నమ్మడం లేదని మల్లాది విష్ణు అన్నారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆత్మకూరు సుబ్బారావు, ఒగ్గు విక్కీ, చల్లా సుధాకర్, శేషన్ మురళి, వెన్నం రత్నారావు, శివారెడ్డి, పసుమర్తి రాజేష్, రామ్ పీఎస్ఆర్, పండు, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వైసీపీతోనే ప్రతి ఇంటికి మేలు



**పెద్దాపురం,మే 6 (వార్తాప్రభ) :** వైఎస్సార్సీపీకి ఓటు వేస్తే ప్రతి ఇంటికి మేలు జరుగుతుందని పెద్దాపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు.సోమవారం సామర్లకోట పట్టణ పరిధి 18 19 21 వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో దొరబాబు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేసి స్థానికుడినైనా తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సంక్షేమం అభివృద్ధిని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారనన్నారు.మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్ర లేఖనం లో ఉచిత శిక్షణ



**విజయవాడ,మే 6 (వార్తాప్రభ) :** ఠాగూర్ గ్రంథాలయం లో విద్యార్థులకు వేసవి సెలవలు సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నామని గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు సరస్వతి సామ్రాజ్యం వారి ఆధ్వర్యంలో రమణ చే విద్యార్థులకు బొమ్మలు గీయటం లో మెలకువలు నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో గల ఊహ శక్తిని బొమ్మల్లో (డ్రాయింగ్, ఆర్ట్) రూపంలో చూపించటం చాలా కష్టం అని తెలిపారు. బాలల ఊహ లోకం చాలా గొప్పగా ఉంటుంది అని వారి వారి లో ఆన్న సృజనాత్మకత నీ వెలికి తీసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు.విద్యార్థులు తమ ఊహలకు బొమ్మల రూపంలో వివరించవచ్చని తెలిపారు. అనంతరం బొమ్మలు ఎలా వేయాలి , కలర్స్ ఎలా ఎంపిక చేయాలి, కలర్స్ ఏ విధంగా వాడాలి అనే అంశాలలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులతో పాటు గ్రంథాలయం అధికారిణి, సిబ్బంది పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా కృత్తిమ చేతుల ఏర్పాటు -మయూరి శ్యామ్ వెల్లడి



**గూడూరు,మే 6 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మే నెల 19 నుండి 26 వరకు పాక్షికంగా లేక పూర్తిగా చేయి లేని దివ్యాంగులకు కృత్రిమ చేతిని ఉచితంగా పొందవచ్చునని, కాబట్టి గూడూరు మరియు పరిసర ప్రాంత చేయి లేని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా మయూరి శ్యాం యాదవ్ తెలియజేయడమైనది. హెల్ప్ లైన్ నెంబర్ 7207403150 ఈ హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేసి మీ పేర్లను నమోదు చేయవలసిందిగా మయూరి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు

# తెలుగుదేశం పార్టీ కూటమికి మద్దతు ఇవ్వండి



**పెడన,మే 6 (వార్తాప్రభ) :** జగనన్న ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. సోమవారం స్థానిక భవన నిర్మాణ కార్మికులను కలిసి తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థుల్ని గెలిపించవలసిందిగా కోరారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరతతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని అనేకమంది పస్తులతో కాలం గడిపారని అన్నారు వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక సిమెంట్ స్టీల్ వంటి ఇంటి నిర్మాణ వస్తువులు విపరీతంగా పెరిగి సామాన్యుడు ఇల్లు కట్టుకునే విధంగా లేకుండా పోయిందని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇసుక ని ఉచితంగా అందించి భవన నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించారని అదేవిధంగా, భవన నిర్మాణంనకు అవసరమైన వస్తువుల ధరలను అందుబాటులో ఉంచి సామాన్యుడు కూడా ఇంటి నిర్మాణం చేసే విధంగా ఉండేదని అన్నారు.ఇప్పటికైనా భవన నిర్మాణ రంగ కార్మికులు తెలుగుదేశం పార్టీకి మద్దతు చారిత్రాత్మక అవసరమని కూటమి విజయానికి తమ వంతు సహకారాన్ని అందించవలసిందిగా అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో చందన నారాయణరావు వెలికట్ల ప్రసాద్ పిచ్చుక నాగమల్లేశ్వరరావు పులి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారం లో బాగంగా హనుమాన్ జంక్షన్ రానున్న పవన్ కళ్యాణ్ : చలమలశెట్టి



**హనుమాన్ జంక్షన్,మే 6 (వార్తాప్రభ) :** జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ నెల 8 వ తేదీ ఉదయం 9 గంటలకు హనుమాన్ జంక్షన్ రానున్నట్లు గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు తెలిపారు. ఎన్నికల ప్రచారం లో బాగంగా గన్నవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్, జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి కి మద్దతుగా పవన్ కళ్యాణ్ వస్తున్నారని తెలిపారు. విజయవాడ ప్రధాన రహదారి పై వారాహి వాహనం పై నుండే ప్రసంగిస్తారని చలమలశెట్టి తెలిపారు. హేలీపాడ్ కూడా విజయవాడ రోడ్ లోనే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ మేరకు సోమవారం ప్రత్యేక టీమ్ స్థలాలను పరిశీలించింది.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

● హర్షం వ్యక్తం చేసిన కూలీలు



**భద్రాద్రి కొత్తగూడెం మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాత్రికేయులు ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీనీ చేశారుఎర్రని ఎండల సైతం లెక్కచేయకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సుజాతనగర్ పాత్రికేయులు ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారుమానవతా దృక్పథంతో చలించి సుజాతనగర్ ప్రింట్ మీడియా పాత్రికేయులు సుజాతనగర్ మండలంలోని చిన్న లోరి కుంట చెరువు వద్ద పనులు చేస్తున్న 200 మంది కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారుతమ కష్టాన్ని చూసి చలించి తమవంతుగా సహాయం చేస్తున్న పాత్రికేయులను పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు తమకు కష్టానికి తగ్గ వేతనం అందేలా చూడాలని కూలీలు తమ సమస్యలను పాత్రికేయులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో (మన తెలంగాణ) రిపోర్టర్, చిట్లూరి కిషోర్ (ప్రజాపక్షం) రిపోర్టర్, మేకల వెంకటేష్ (వార్త ప్రభ) రిపోర్టర్, మేర, మహేష్కుమార్ (జనం సాక్షి) దొంతుల, భరత్ (సూర్య వెలుగు) కొండపల్లి, కనక మౌలాలి (తెలంగాణ వాణి) చల్లగుండ్ల, నరేష్ (చార్మినార్ ఎక్స్ప్రెస్) ఎస్కే, అజ్మత్ పాషా ( జే 9 న్యూస్) ఉబ్బనపల్లి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం ఖిల్లా పై కమలం జెండా ఎగురవేస్తాం

● తాండ్ర వినోద రావు గెలుపు ఖాయం




**భద్రాద్రికొత్తగూడెం మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఖమ్మం ఖిల్లా పై కమలం జెండా ఎగుర ఎగరవేయడం ఖాయమని సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామ పంచాయతీలోగల 236, 37 పోలింగ్ బూత్లలో మండల అధ్యక్షుడు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి నాయకులు జీవీకే మనోహర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రతి ఒక్క ఓటర్ను కలిసి బిజెపికి ఓటు వేయాలి, కేంద్ర ప్రభుత్వంలో మోడీని బలపరచాలని వివరించారు ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ప్రజలలో ఆదరణను చూసి నాయకులందరూ రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిస్తూ వందమంది కార్యకర్తలతో తాండ్ర వినోద్ రావు ప్లకార్డులను ప్రదర్శిస్తూ , ఖమ్మం ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని జైశ్రీరామ్ జై మోడీ అంటూ నినాదాలు చేస్తూ ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ టీనేంద్రబాబు పార్లమెంట్ కోకన్వీనర్ జల్లారపు శ్రీనివాస్ పైడిపాటి రవీందర్ , కొల్లి నరేంద్రబాబు , బుజ్జి పోలింగ్ బూత్ అధ్యక్షులు మహిళలు, యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వాకర్స్ తో ఎమ్మెల్యే కృష్ణారావు ముఖాముఖి.



**కూకట్ పల్లి,మే (వార్తాప్రభ):** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలసి మూసాపేట్ డివిజన్ లో పి. ఆర్ .నగర్ పార్క్ నందు ముఖ్య నాయకులతో మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్టీ యం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు వాకర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం శ్రమించిన బి.ఆర్.ఎస్ అధినేత కేసిఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మూసాపేట్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సి.హెచ్.సత్యనారాయణ, ఎన్.సత్యం, రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గున్నారు.

# సీఐతో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, సుజాతనగర్ మండలంలోని 18 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 22 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, అన్ని వసతులు ఉన్నాయా? లేవా? అని చుంచుపల్లి సీఐ ఆర్ వెంకటేశ్వరరావు, సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యంతో పాటు, పోలింగ్ కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చందానగర్ లో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

● పాల్గొన్న చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీత, శేరిలింగంపల్లి ఇన్చార్జి-జగదీశ్వర్ గౌడ్ తదితర నాయకులు



**హైదరాబాద్, మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చందానగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు పథకాలపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా మహిళా కార్యకర్తలు అధికంగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు అందెల కుమార్ యాదవ్ ర్యాలీ కార్యక్రమం సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం తథ్యమని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెర్రీ పా టి రాజు, అలీ భాయ్, రాజన్, అనిల్, శివ, రాజు, కిరణ్, పి.సత్యనారాయణ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమం విజయవంతం చేశారు

# ప్రజలను మభ్యపెట్టి పార్టీ లో చేర్చుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే గాంధీ - బి.ఆర్.ఎస్.తిరిగి చేరిన సీనియర్ నాయకుడు ఇమామ్




**శేరిలింగంపల్లి,మే 6: (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన సీనియర్ నాయకుడు ఇమామ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరగా తిరిగి స్వంత గూటికి బీఆర్ఎస్ పార్టీలోకి రాగ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు బూటకపు హామీలు,అమలు కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారు అని,పక్క పార్టీల వారిని పార్టీ లో చేర్చుకుంటూ పైశాచిక ఆనందం పొందుతున్నారని,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మభ్య పెట్టి ప్రలోభాలకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితోలో కాంగ్రెస్ పార్టీ దిగజారింది అని ఎమ్మెల్యే గాంధీ గారు అన్నారు.రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని,మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఎంపీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ప్రతి ఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని,బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబ శివరావు,జంగయ్య యాదవ్,బ్రిక్ శ్రీనివాస్,కరీం, పితాని శ్రీనివాస్,సాంబయ్య మామిడల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై కొత్తగూడెం బీజేపీ నాయకుల ఫిర్యాదు

డిఎస్పీ లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా గురించి తప్పుడు మాటలు మాట్లాడారని బీజేపీ జిల్లా అధ్యక్షులు కెవి రంగా కిరణ్ డిఎస్పీకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. అమిత్ షా చెప్పని మాటలను చెప్పినట్టు బహిరంగ సభలో చెప్పడం అనేది చట్ట విరుద్ధమన్నారు. బీజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని, ఎస్సీ ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని కేంద్ర హెూంశాఖ మంత్రి అన్నట్టుగా చెప్పి ప్రజలని రెచ్చగొడుతున్నారని ఇటువంటి చర్యలు చట్ట విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కెవి రంగా కిరణ్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, మాజీ ఓబీసీ అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీలకు న్యాయం

-పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ మే 6(వార్తా ప్రభ)** కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీలకు న్యాయం చేకూరుతుందని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముస్లిం మైనార్టీలకు పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముస్లిం సోదరులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని వారు తెలిపారు.



గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం మత కుల వర్గ రాజకీయాలతో అధికారాన్ని చేపట్టి, కేంద్రంలో మోడీ రాష్ట్రంలో బిఆర్ఎస్ కేడి పాలన కొనసాగిందని, వారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని అయితే భారత రాజ్యాంగాన్ని మార్చి అన్ని వర్గాల ప్రజల రిజర్వేషన్లను రద్దు చేస్తారని వారు గుర్తు చేశారు. కావున తెలంగాణలో ఉన్న ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన కడియం కావ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ శ్రీ చైతన్య విద్యాలయానికి నోటీస్

జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి..




**వలిగొండ:మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలో ని శ్రీ చైతన్య విద్యాలయం పేరిట ప్రచారం చేయడం మరియు అడ్మిషన్లు జరుగుతున్నట్లుగా సమాచారం అందుకున్న న్యూస్ లైన్ రిపోర్టర్ వలిగొండ ఎంఈఓ కు జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి ని వివరణ కోరగా శ్రీ చైతన్య విద్యాలయం కు ఎటువంటి పర్మిషన్లు మేము ఇవ్వలేదని మా దృష్టికి కూడా రాలేదని చెప్పగా వెంటనే సదరు విద్యాలయానికి నోటీసులు జారీ చేయడం జరిగింది.ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ.. శ్రీ చైతన్య విద్యాలయం పేరిట ఇప్పటివరకు మాకు ఎటువంటి ప్రతిపాదనలు రాలేదని, అలాగే ఆ పేరు గల విద్యాసంస్థకు జిల్లా విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతులు లేవని అందువలన విద్యార్థులని విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీ చైతన్య విద్యాలయం పేరిట గల పాఠశాలలో ఎటువంటి అడ్మిషన్లు తీసుకోవద్దని ఒకవేళ తీసుకున్నట్లయితే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# మోడీ ప్రధానిగా మూడోసారి ఖాయం

-బిజెపి శ్రేణుల ఇంటింటి ప్రచారం లో బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే 6 (వార్తాప్రభ):** చేవెళ్ల పార్లమెంటు ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే బిజెపి యువనేత రవి కుమార్ యాదవ్ చురుకుగా ప్రచారం నిర్వహించారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ కృష్ణవేణి నగర్,శ్రీరామ నగర్ కాలనీలలో బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించ బోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేవెళ్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారంతా మరోసారి మోదీని ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల,ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధ ఆసక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆదరించాయని అన్నారు.మే 13న జరగనున్న పోలింగ్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని రవి కుమార్ యాదవ్ పిలుపునిస్తూ కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భారతీయ పార్టీ సీనియర్ నాయకులు రామరాజు,నవీన్ గౌడ్,అరుణ్ కుమార్ శేషయ్య,వెలగల శ్రీనివాస్,వేణుగోపాల్ యాదవ్,వీరాచారి,సునీల్ రెడ్డి,సీతారామరాజు,శ్రీనివాస్. సైదులు,దేవ్,వెంకట్,వీరు యాదవ్,నాగరాజ్,బాలకృష్ణ, బాలాజీ,కృష్ణ,సిద్ధి నరేష్, సైదమ్మ,జ్యోతి,మొదలగు వారు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కూకట్ పల్లి,మే 6(వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీ కి చెందిన వందల మంది కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, సి. హెచ్ .భాస్కర్, పాండుగౌడ్, కయిత నరసింహులు, సిద్దయ్య, జె.నరసింహులు, గిరి, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, మహేష్, వాలి నాగేశ్వరరావు, దుర్గేష్, నవీన్ కుమార్, సతీష్, బుచ్చయ్య, కనకరావు, కె.పుష్పలత, శివలిలా, రమేశ్వరి, ప్రమీల, పుష్పలత, సబితా, నందిని, రేణుక, కృష్ణవేణి, బాలమని, సురేఖ,ద్రౌపతి తదితరులు పాల్గొన్నారు.

# బాలరాజ్ సాగర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ నేత భేరి"



**హైదరాబాద్,మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ లో బాలరాజు సాగర్ పుట్టినరోజు ఘనంగా జరిగింది., ఈ సందర్భంగా బాలరాజు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బాలరాజు సాగర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎడిటోరియల్

## చిన్నమ్మ.. కేరాఫ్ రాజమండ్రి!

ఏపీ బీజేపీ పార్టీలో కల్లోలం కనిపిస్తోంది. పార్టీని ముందుండి నడిపించాల్సిన ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి.. క్షేత్రస్థాయిలో నాయకులకు ఎక్కడా అందుబాటులో లేకుండా పోయారనే వాదన వినిపిస్తోంది. సాధారణంగా ఏ పార్టీ చీఫ్ అయినా.. తాను పోటీ చేస్తూ.. తన వారిని గెలిపించుకునేందుకు ప్రయత్నిస్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్, జనసేన అధినేత పవన్ లు ఇప్పుడు అదే పనిపై బిజీగా ఉన్నారు.కానీ, చిత్రం ఏంటంటే.. బీజేపీ చీఫ్గా పురందేశ్వరి మాత్రం.. ఎవరినీ పట్టించుకోవడం లేదట. అంతేకాదు .. ఫోన్ నెంబరును కూడా మార్చేసుకున్నట్టు నాయకులు గగ్గోలు పెడుతున్నారు. కూటమి పొత్తులో భాగం గా బీజేపీ 10 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాలను తీసుకుంది. వీటిలో దాదాపు అభ్యర్థులను ప్రకటించారు. ఒక్క అనపర్తిలో మాత్రం కూటమికి చిక్కులు వచ్చాయి. మిగిలిన నియోజకవర్గాలు ఓకే. మరి ఇలాంటి కీలక సమయంలో పార్టీ రాష్ట్ర చీఫ్గా వారి తరఫున కూడా.. ప్రచారం చేయాలి.కానీ, పురందేశ్వరి ఈ బాధ్యతలను వదిలేశారనేది.. కీలక నేతలు చేస్తున్న ఆరోపణ. కనీసం తమకు అందుబాటులో కూడా లేకుండా పోయారని.. ఫోన్ నెంబరు కూడా మార్చుకున్నారని..ఆఫీస్ కు ఫోన్ చేస్తే.. మేడం అందుబాటులో లేరని చెబుతున్నారని.. పలువురు నాయకులు గగ్గోలు పెడుతున్నారు. ఎందుకంటే.. ఎన్టీఆర్ కుమార్తెగా ఆమె వచ్చి కనీసం ఒక్క రోజైనా ప్రచారం చేస్తే.. తమ గెలుపు ఖాయమని వారు అంచనా వేసుకుంటున్నారు.అయితే.. పురందేశ్వరి తన గెలుపు కోసమే శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజమండ్రి నుంచి బరిలో ఉన్న పురందేశ్వరి.. తన గెలుపు కోసం.. వ్యూహ ప్రతివ్యూహాలు వేసుకుని ముందుకు సాగుతున్నారు. దీనిలోనే ఆమె తీరిక లేకుండా పనిచేస్తున్నారు. రాజమండ్రి నుంచి గెలుపు బీజేపీకి అంత ఈజీకాదని ఆమె అభిప్రాయం. దీంతో క్షేత్రస్థాయిలో ఆమె పర్యటిస్తున్నారు. ఫలితంగా ఇతర నేతలకు కనీసం ఫోన్లలో కూడా అందుబాటులోకి రావడం లేదు. దీంతో ఆమె ఒకవైపే చూస్తున్నారంటూ.. నాయకులు విమర్శిస్తున్నారు. మరో వారంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా పురందేశ్వరి ఇతర స్థానాలపైనా దృష్టి పెడతారా? లేక.. తన నియోజకవర్గానికే పరిమితం అవుతారా? అనేది చూడాలి.

## కలువాయి మండలంలో ఎన్డీఏ కూటమి ముమ్మర ప్రచారం

### ప్రచారంలో వైసిపిని వీడి 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



**కలువాయి, మే 06 (వార్తాప్రభ):** నెల్లూరు జిల్లా కలువాయి కొల్లపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రామకృష్ణకు సైకిల్ గుర్తుపైన అలాగే తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు కు కమలం పువ్వు గుర్తుపైన పవిత్రమైన ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వైసీపీని వీడి 20 కుటుంబాలు టిడిపిలో చేరిక. ఈ వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి శూన్యం అని గ్రామానికి చేసిందేమీ లేదని అందుకే వైసీపీని వీడామని వారు తెలిపారు. ఈ చేరికలు టిడిపి మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామిరెడ్డి, శివారెడ్డి, దండు పెంచలయ్య, ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు చల్ల విజయభాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు జగదల్ నాయుడు శ్రీనివాసులు ప్రసాద్ చంద్రమౌళి పాల్గొన్నారు.

## తల్లి మేలి మాటలు



చుక్క లాగ వెలుగరా!
చక్కనైన దారిలోన
మొక్క లాగ ఎదుగరా!
కన్నవారి ప్రేమలోన
గువ్వ లాగ ఎగురరా!
స్వేచ్ఛగా నింగిలోన
మువ్వ లాగ మ్రోగరా!
గొప్పగా బ్రతుకులోన
పువ్వు లాగ పూయరా!
అభివృద్ధి పథంలోన
నవ్వు లాగ మారరా!
అందరీ ముఖంలోన
హద్దులోన ఉండరా!
శుద్ధమైన మనసుతోన
శ్రద్ధగా చదువురా!
విజ్ఞానపు కోటలోన

**-గద్వాల సోమన్న**
9966414580

## ఊపు మీద ఉన్న వైసీపీ శ్రేణులు



**విస్సన్నపేట మే 6 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** స్థానిక మండల వైసీపీ కార్యాలయంలో బూత్ కమిటీల సభ్యులకు నమూనా ఈవీఎం బ్యాలెట్ లు డోర్ ,సెల్ ఫోన్ స్టిక్కర్లు మేనిఫెస్టో లో ఉన్న పథకాలు తెలియజేసే క్యాలెండర్లు తదితర ప్రచార సామాగ్రి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావుల చేతుల మీదుగా అందించారు. పోలింగ్ బూత్ కు వెళ్లిన ఓటర్ దేవుళ్ళు రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు కు మరియు ఎంపీ అభ్యర్థి కేసినేని శ్రీనివాస్ (నాని )కు రెండు ఓట్లు కూడా రెండుసార్లు రెండవ నెంబర్ గడిలో ఉన్న ఫ్యాను గుర్తుపై బట్టన్ నొక్క వలసిందిగా ఓటరు దేవుళ్ళకి విజ్ఞప్తి చేయాలని దిశా నిర్దేశాన్ని వారు తెలియజేశారు. సోమవారం సాయంత్రం డెమో కార్యక్రమానికి ప్రారంభించారు.

# మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే అధికారం

### -రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు





**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి )**చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చక్కని పాలన అందిస్తోన్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 23వ డివిజన్ డోర్నకల్ రోడ్డు, తాడేపల్లి వారి వీధి, పీసపాటి వారి వీధులలో సోమవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో కలిసి గడప గడపకు వెళ్లారు. కూలీలు, వర్తక వ్యాపారస్తులు ఇలా ప్రతిఒక్కరినీ పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. 23వ డివిజన్ అంటేనే వ్యాపార సముదాయాలకు కేంద్ర బిందువని.. అటువంటి ప్రాంత అభివృద్ధిని గత తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మల్లాది విష్ణు అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీవినీ ఎరుగని రీతిలో ప్రాంత రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. వ్యాపారస్తులకు అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తూ.. ఈ ప్రభుత్వం బాసటగా నిలిచిందన్నారు. కోవిడ్ కష్ట కాలంలోనూ వ్యాపారస్తులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుకొచ్చిందని తెలిపారు. తెలుగుదేశం హయాంలో ప్రతిపక్ష కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహించే డివిజన్లను పూర్తి నిర్లక్ష్యానికి గురిచేశారని మల్లాది విష్ణు ఆరోపించారు. కానీ ఈ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి విశేషంగా కృషి చేసినట్లు వివరించారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతం.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఓ మోడల్ డివిజన్ గా రూపుదిద్దుకుందన్నారు. చుండూరు వెంకటరెడ్డి మున్సిపల్ హైస్కూల్ నందు రూ. 1.50 కోట్ల 14వ ఆర్థిక సంఘం నిధులతో 10 అదనపు తరగతి గదులను నిర్మించుకున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. కర్నాటి రామ్మోహన్ రావు స్కూల్ ను సైతం ఆధునికీకరించినట్లు తెలిపారు. గోవిందరాజులనాయుడు వీధి, విష్ణువర్ధన్ రావు వీధి, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, నరసింహనాయుడు వీధి, రాజగోపాలచారి స్ట్రీట్, శివాలయం రోడ్డు, కలెక్టర్ బంగ్లా రోడ్డు, గవర్నర్ బంగ్లా రోడ్డు సహా 16 ప్రధాన రహదారులను నూతనంగా నిర్మించడం ద్వారా ఈ ప్రాంతంలో ప్రజారవాణా వ్యవస్థ ఎంతగానో మెరుగుపడిందన్నారు. అలాగే ఈట్ స్ట్రీట్, బీసెంట్ రోడ్డు సుందరీకరణతో ఈ ప్రాంతం నూతన శోభను సంతరించుకుందన్నారు. రూ. కోటి నిధులతో రాఘవయ్య పార్కు, రూ. 35 లక్షలతో లెనిన్ సెంటర్ పార్కును అభివృద్ధి పరిచినట్లు వివరించారు. కనుకనే ఐదేళ్ల వ్యవధిలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో గట్టి నమ్మకం ఏర్పడిందని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు.

### పేదల బిడ్డలు ఇంగ్లీష్ మీడియం చదువుకోకూడదా?

పేదల బిడ్డలు ఇంగ్లీష్ మీడియం చదువుకుంటుంటే కూటమి నేతలకు ఎందుకంత కడుపు మంట అని మల్లాది విష్ణు ప్రశ్నించారు. తెలుగు భాషను చంపేస్తున్నట్లు దుష్ప్రచారం చేయడం ఏమాత్రం సరికాదన్నారు. పేదలకు ఉన్నత విద్యను అందించాలని సీఎం జగన్ తపన పడుతుంటే.. ఉనికి కాపాడుకోవడానికి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని నిప్పులు చెరిగారు. కనీసం ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకి ఉన్న అవగాహన కూడా కూటమి నేతలకు లేకపోవడం శోచనీయమన్నారు.

### చంద్రబాబు అంటేనే మోసం, దగా, కుట్ర, వంచన

చంద్రబాబు అంటేనే మోసం, దగా, కుట్ర, వంచన అని మల్లాది విష్ణు విమర్శించారు. సీఎం జగన్ సభలకు వస్తున్న అపూర్వ ప్రజాదరణ చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములకు సంపూర్ణ భద్రత కల్పించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వక్రీకరించి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా అధికారంలోకి వస్తే భూములు లాక్కుంటారని తెలుగుదేశం చేస్తున్న తప్పుడు ప్రచారంపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించిందని మల్లాది విష్ణు తెలిపారు. తప్పుడు వార్తలతో రైతులను, ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న ఘటనలపై చర్యలు తీసుకోవాలని సీఐడీని ఆదేశించిందన్నారు. చంద్రబాబు, నారా లోకేష్ పన్నాగం ప్రకారమే కుట్రకు తెరదీసినట్లు నిర్ధారించిన సీఐడీ.. ఏ1గా చంద్రబాబు, ఏ2గా లోకేష్ పేర్లను చేర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. టీడీపీ నేతల దిగజారుడు రాజకీయాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అలాగే చంద్రబాబు బోగస్ వాగ్దానాలను ప్రజలెవ్వరూ నమ్మడం లేదని మల్లాది విష్ణు అన్నారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆత్మకూరు సుబ్బారావు, ఒగ్గు విక్కీ, చల్లా సుధాకర్, శేషన్ మురళి, వెన్నం రత్నారావు, శివారెడ్డి, పసుమర్తి రాజేష్, రామ్ పీఎస్ఆర్, పండు, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే రోత రాతలు రాయిస్తున్నారు

- నిరాధారమైన సాక్షి కథనంపై పరువు నష్టం దావా వేస్తాం
- బీజేపీ నేతలు పైలా సోమినాయుడు, పోతిన బేసు, అడ్డూరి శ్రీరామ్ లు



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**అభూత కల్పన తో, తాడేపల్లి డైరెక్షన్ లో సాక్షిలో ప్రచురితమైన కథనంపై పరువు నష్టం దావా వేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. బీజేపీ ఎన్నికల కార్యాలయం లో నాయకులు పైలా సోమినాయుడు, పోతిన బేస్ కంతేశ్వరుడు, అడ్డూరి శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు. సుజనా చౌదరి గెలుపు ఏకపక్షం కానుందని, కూటమి అధికారం చేపట్టనుందని తెలిసి తట్టుకోలేక అవాస్తవ కథనాలు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. నగరాల కులస్తులు అందరూ ఐక్యంగా ఉండి సుజనా గెలుపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అపోహలు సృష్టించేందుకే ఈ తరహా కథనాలు వండి వారుస్తున్నారని విమర్శించారు. సాక్షి కథనాలను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. వెస్ట్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో సుజనాకు మద్దతుగా తామందరం నిలిచామని, సుజనా గెలుపు నల్లేరుపై నడకనేనని జోస్యం చెప్పారు.



**అబద్ధాల సాక్షి-పోతిన వెంకటేశ్వరరావు** పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)కి నగరాల కులస్తులు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నారని, సుజనా విజయం ఏకపక్షం కావడంతో తట్టుకోలేక తాడేపల్లి స్క్రిప్ట్ తో సాక్షిలో అభూత కల్పన కథనాలు రాస్తున్నారని బీజేపీ నాయకుడు పోతిన వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. దశాబ్దాల పాటు కాంగ్రెస్ లో పనిచేసిన తాను తన కుటుంబ రాజకీయ నేపథ్యాన్ని వివరించారు. తాను బీజేపీలో చేరడానికి ప్రధాన కారణం మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. తాను వెస్ట్ సీటు ఆశిస్తే సీపీఐకి కేటాయించడం కూడా తాను పార్టీ వీడడానికి మరొక కారణంగా వివరించారు. సమస్యల పరిష్కారానికి సుజనా సానుకూలంగా స్పందించడం, బీజేపీ సిద్ధాంతాలు నచ్చడంతోనే పార్టీలో చేరినట్టు వివరించారు. సాక్షి కథనాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని, అవసరమైన పక్షంలో వ్యాయ పోరాటం చేసేందుకు కూడా సిద్ధమే అని పోతిన హెచ్చరించారు.

## చిత్తలూరులో వైసీపీ యువ నాయకులు ఇంటింటి ప్రచారం



**చేజర్ల మే 06 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరు గ్రామంలో గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు తెల్లబాటి వెంకటకృష్ణ ఎడ్లపల్లి శ్రీనివాసులు కూరపాటి భక్తవత్సల ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన అనేక సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు వివరించడం జరిగినది.అయితే ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ఉన్నప్పుడు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని గ్రామ నాయకుడు ఎడ్లపల్లి శ్రీనివాసులు తెలిపారు అయితే రాష్ట్రంలో నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి ముఖ్యమంత్రిగా చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా కార్యకర్తలకు సూచిస్తూ ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ మీకు అండగా ఈ గ్రామాల్లో ఏ పని కావాలన్నా సత్వరమే చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయి రెడ్డిలను గెలిపించి ఈ గ్రామాల మమ్మల్ని ఆశీర్వదించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను బ్యాలెట్ నమూనా పత్రాలను ప్రజలకు చూపిస్తూ ఓటు వేసే విధానాన్ని వివరించడం జరిగినది. గ్రామంలోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొని వీధివీధి తిరిగి ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు.



## డిఎన్ఆర్ ను గెలిపించాలని చిన్నకోడలు దూలం స్వాతి ఇంటింటా ప్రచారం



**మండవల్లి మే 6 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు చిన కోడలు దూలం స్వాతి ఈ ఉదయం మండవల్లి మండలం, కానుకొల్లు లో వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని. జనాశీస్సులు కూడా వారిరువురికి అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రములో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు సమక్షంలో వైసీపీలోకి భారీ చేరికలు



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు అన్నివర్గాల ప్రజల నుంచి ఆమోదం లభిస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 23వ డివిజన్లో సోమవారం 40 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరాయి. వీరికి మల్లాది విష్ణు పార్టీ కండువా కప్పి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, ఆయన పాలనాదక్షతపై నమ్మకంతో పెద్దసంఖ్యలో నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామని మల్లాది విష్ణు అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు పూర్తి సంతృప్తికరంగా ఉన్నారనడానికి ఇదొక నిదర్శనమన్నారు. అంకితభావంతో పనిచేస్తూ.. క్రమశిక్షణతో మెలిగే వారికి పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధన కోసం పనిచేసి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు వెలంపల్లి రాఘవ, ఆత్మకూరు సుబ్బారావు, ఒగ్గు విక్కీ, చల్లా సుధాకర్, శేషన్ మురళి, వెన్నం రత్నారావు, శివారెడ్డి, పసుమర్తి రాజేష్, రామ్ పీఎస్ఆర్, పండు, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## క్లస్టర్ ఇంఛార్జి యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ నేతలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఎన్డీయే కూటమి అభ్యర్థి విజయవాడ ఎమ్ పి గా కేశినేని శివనాథ్( చిన్ని)కి సైకిల్ గుర్తు పై, పశ్చిమ బీజేపీ అభ్యర్థి గా సుజనా చౌదరి కి కమలం గుర్తుపై ఓటయ్యాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ,రేపటి పౌరుల బంగారు భవిష్యత్తు కోసం ఎన్డీయే కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. 42వ డివిజన్ టెలిఫోన్ కాలనీలో ఇంటింటికి వెళ్ళి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ చార్జ్ యేదుపాటి రామయ్య, స్థానిక నాయకులు నెలకూర్తి వెంకటరావు, అన్నాబత్తిన శ్రీనివాస్, మైనంపాటి రమేష్, బోయపాటి శ్రీనివాస్, కల్లూరు మాల్యాద్రి, చంద్రశేఖర్, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎన్ఆర్ ను గెలిపించాలంటూ గడపగడపకు ఎమ్మెల్సీ జయమంగళ.

**కైకలూరు మే 6 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, లక్ష్మి పురం,కోట లంక గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన 2 ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి, కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు ని ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని గడప గడపకు వెళ్లి కోరిన శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఈ కార్యక్రమంలోరాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు సయ్యపు రాజు గుర్రాజు, లక్ష్మి పురం ఉపసర్పంచ్ మేడిశెట్టి మహేష్, మాజీ సర్పంచ్ సైదు వెంకటేశ్వరరావు, శృంగవరప్పాడు సర్పంచ్ ఘంటసాల జగన్నాధం గారు, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసుల గారు, ఉప సర్పంచ్ ఉడిముడి పెద్ది రాజు, తిరుమలశెట్టి ఏసు దాసు, బొర్రా వీరా స్వామి, బొర్రా అంజి, బలే సాయి కుమార్, తిరుమలశెట్టి పవన్, గుడిపాటి హనుమంతరావు, ఉండ్రమట్ల సుబ్రహ్మణ్యం, ఉండ్రమట్ల సత్యనారాయణ, బలే వాసు రాజు, ఉండ్రమట్ల రవి కుమార్, వట్టి ఈశ్వరరావు, మేడిశెట్టి శంకర్, గంగుల శ్రీను, పెద్ది రాజు, ఘంటసాల శ్రీనివాసరావు, సైదు కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# బెదిరింపు రాజకీయాలు మారిపోయాయి

- ప్రజలు స్వంత నిర్ణయాలు తీసుకుంటున్నారు
- నాగులవెలటూరులో ఎన్నికల ప్రచారంలో మేకపాటి

**చేజర్ల మే 06 (వార్తాప్రభ)** ప్రతిపక్ష పార్టీ నాయకుడు విమర్శించేందుకు ఏమి లేక గ్రామానికి వెళ్లినా మా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారాలు నిర్వహిస్తుంటే బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని అయితే ప్రస్తుతం రాజకీయాలు మారిపోయాయని ప్రజలే స్వంతంగా నిర్ణయం తీసుకుని సంక్షేమాన్ని అందించిన వారి వెంటే నడుస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం చేజర్ల మండలం నాగులవెలటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామానికి గత ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ రానున్న రోజుల్లో అందచేయనున్న సంక్షేమాన్ని తెలియచేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఆత్మకూరు వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నాగులవెలటూరు గ్రామానికి రూ. 16కోట్లతో సంక్షేమాభివృద్ధిని అందచేయడం జరిగిందని కులమత రాజకీయాలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమాన్ని అందజేసిందని ఈ గ్రామంలో ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి పనులను చేసి చూపిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంవీఆర్ ఆమోద్ పథకాన్ని



ప్రవేశపెట్టడం జరిగిందని 90 రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఆనం రామానారాయణ రెడ్డి మా పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి జడ్పీటీసీ పీర్ల పార్థసారధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని ఆయనను జడ్పీటీసీగా నిలబెట్టారని అలాంటి వ్యక్తి రంగును విమర్శ చేయడం సరికాదన్నారు. 10 సంవత్సరాలు ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహించిన మీరు ఏం చేశారో ప్రజలకు వివరిస్తే బాగుంటుందని ఇలా వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. విమర్శలు చేయాలనుకుంటే తాను శాసనసభ్యునిగా ఎన్నికై 18 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చేయాలని రూ. 60 కోట్ల అభివృద్ధి పనులను అందచేయడం జరిగిందని దాని గురించి మాట్లాడాలని ఏడీఎఫ్ ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులపై మాట్లాడాలని ఇలా మాట్లాడకుంటే వ్యక్తిగత విమర్శలు బెదిరింపు రాజకీయాలు ప్రలోభాలకు గురిచేస్తూ పాతతరం రాజకీయాలు చేయవద్దని ప్రజల్లో వచ్చిన మార్పుతో ప్రతి ఒక్కరికి తప్పక సమాధానం చెబుతారని గతంలో ఇచ్చిన ఓట్ల కంటే మళ్లీ తక్కువగా ఇచ్చి సాగనంపుతారని గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఝమాటి విజయభాస్కర్ రెడ్డి జెసిఎస్ కన్వీనర్ బాలగంగాధర్ రెడ్డి వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతి నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి మురళీ కృష్ణ యాదవ్ మరియు మండలంలోని పలు గ్రామాల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

## వందేమాతరం ఎక్కడకెళుతుంది ఈ తరం...
### అంటూ ప్రశ్నిస్తూ.. నేతిగాంధీ ఆర్ ఆర్ గాంధీ
### నాగరాజన్ ఓటర్ల అవగాహన ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో, విజయవాడ నగరంలో రాజకీయ పార్టీల నాయకులు మీకు అది చేస్తాం..ఇది చేస్తాం..అంటూ ఊకదంపుడు ఎన్నికల ప్రచారంలో స్థానికులను మాటల గారడితో బురిడీ కొట్టంచే ప్రయత్నాలు చేస్తుండగా...అలాంటి ప్రచారానికి భిన్నంగా గాంధిదేశం ట్రస్ట్ వ్యవస్థాపకుడు నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ సోమవారం ఓటర్ల అవగాహన ప్రచారం ప్రారంభించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎవ్వరు ముందుకు వస్తారో వారికే ఓటయ్యాలని పిలుపునిచ్చారు. స్వార్ధం కోసం అలివికాని హామీలు ఇచ్చే వారికి ఓటేయ్యద్దు అంటూ నగరంలో ప్రధాన కూడళ్లలో గాంధీ ప్రచారం జరుగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యిన వెంటనే మద్యపానం నిషేధం విధించాలని తాను ఎన్నికల కమిషనర్ కి వినతులు ఇచ్చినా అది అమలు చేయలేదన్నారు. వారి వారి స్వప్రయోజనాల కోసం కాకుండా ప్రజలకు ఎలాంటి ఆపేక్ష లేకుండా సేవలు అందించేందుకు కృషి చేసేవారినే ఎన్నుకోవాలని నేటి గాంధీ పిలుపునిచ్చారు.

## ఇతర జిల్లాల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సోమవారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం ధ్యేయమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సక్రమంగా అందరూ వినియోగించుకొనుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ కలెక్టర్ సోమవారం సందర్శించి అక్కడ అధికారులు చేసిన ఏర్పాట్లు, పోలింగ్ జరుగుతున్న విధానం పరిశీలించారు. ఈనెల 4వ తేదీన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఈనెల 5వ తేదీన ఓపిఓలు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈరోజు పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు వీడియో గ్రాఫర్లు, మీడియా ప్రతినిధులకు తదితరులకు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్ లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసామన్నారు. అదేవిధంగా ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న వారికి సకాలంలో దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పాండురంగ హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. No voter left behind అన్నదే ఎన్నికల సంఘం లక్ష్యం అన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఈ నెల 7, 8 తేదీల్లో వారికి ఎక్కడ ఓటు ఉన్నదో ఆ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వద్ద దరఖాస్తు చేసుకుంటే అక్కడే వారు ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక క్యాజువల్ లీవ్ కూడా మంజూరు చేసిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడంలో ఉద్యోగులకు తగిన అవగాహనకై హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసామన్నారు. డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు, కలెక్టరేట్ సూపర్నెంట్ తేజ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, తాసిల్దారు తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పామూరు పట్టణంలో రోడ్ షో నిర్వహించిన జయసింహారెడ్డి, ఊహ శ్రీ

**కనిగిరి మే 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సోమవారం సాయంత్రం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి, తనయ ఊహ శ్రీ రోడ్ షో




నిర్వహించారు. ఈ రోడ్ షోకు టిడిపి శ్రేణులు, కార్యకర్తలు నాయకులు భారీగా తరలివచ్చారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయసింహారెడ్డి, ఊహ శ్రీ మాట్లాడుతూ మా నాన్న కుటుంబం కంటే కనిగిరి నియోజకవర్గానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, పదవిలో ఉన్న లేకపోయినా నియోజకవర్గంలో 25 వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి, కనిగిరి ప్రాంతమే తన కుటుంబం గా భావించారని వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మా నాన్న ఉగ్ర నరసింహారెడ్డిని, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## పశ్చిమ ఇబ్రహీంపట్నంలో వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి కేసినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ప్రచారం
### జండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**ఇబ్రహీంపట్నం మే 06 (వార్తా ప్రభ ప్రతినిధి):**–ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు సాయంత్రం వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి కేసినేని నాని ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ప్రచారం నిర్వహించారు. సందర్భంగా గ్రామస్తులు వారికి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు... ముస్లిం సోదరుల జండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సంక్షేమానికి కట్టుబడి ఉందని.... మైనార్టీలకు రిజర్వేషన్లు కొనసాగించి వారి అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

## కైకలూరు వైసిపి ఎంపీటీసీ, పంచాయితీ 5,3 వార్డు నెంబర్లు కామినేని ఆధ్వర్యంలో జనసేన లో చేరిక

- కైకలూరు పట్టణంలో వైఎస్ఆర్ సీపీకి కోలుకోలేని దెబ్బ



**కైకలూరు మే 6 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు పట్టణ ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, మరియు పంచాయతీ 5,3 వార్డ్ నెంబర్లు గిరి కన్యాకుమారి, పిచ్చికాల లక్ష్మి, శివ రమ్య ,మరియు కటికన రఘు వీరవల్లి దుర్గాప్రసాద్ ,శ్యామల రావు, మంగినేని బాలాజీ పత్తి, పాండురంగారావు,దొండపాటి శివ, సురేంద్ర అమోస్,అనుచర వైసీపీ పార్టీ వీడి కైకలూరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు,ఇక్కడ జరుగుతున్నా అన్యాయాలు, అక్రమాలు,రౌడీ యిజం,చూడలేక, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మళ్ళీ మీ అందరి కోసం



వచ్చాను. అని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనా, నియోజకవర్గంలో ఎమ్మెల్యే వారి కొడుకులు చేస్తున్న అవినీతి అక్రమాలు చూసి భయం వేస్తుంది. అని, నా నియోజకవర్గం ప్రజల కోసం, నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ,స్వతంత్రం ఇవ్వాలని, గౌరవ పవన్ కళ్యాణ్,అలోచనలుతో,దేశ ప్రధాని మోడీ, చంద్రబాబు పరిపాలనలో మళ్ళీ రాష్ట్రాన్ని,అదేవిదంగా నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తాం, అని అన్నారు,నియోజకవర్గంలో ఎప్పుడు లేనివిధంగా అభివృద్ధి చేస్తాను అని అన్నారు,,ఈ రోజు ఎన్డీఏ కూటమిలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డి ప్రభంజనంతో వైసీపీని వీడి టీడిపిలోకి జనసంద్రంలా వలసల పర్వం





**కనిగిరి మే 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రభంజనం రోజు రోజుకి దేదీప్యమానంగా వెలిగిపోతోంది. సోమవారం జనసంద్రంలా వైసీపీని వీడి టిడిపిలోకి 100 కుటుంబాలు చేరాయి. పామూరు పట్టణంలో షేక్ షంషూర్ సారధ్యంలో 21 ముస్లిం కుటుంబాలు, మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు సారధ్యంలో 43 కుటుంబాలు, కనిగిరి మండలం చల్లగిరిగాలకు చెందిన 23 కుటుంబాలు, హెచ్ఎం పాడు మండలం వాలిచర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కత్తి లేజర్, మల్లల వెంకటేశ్వర్లు తోపాటు 11 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలు చేరిన వారందరికీ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలతలో బ్యాటరీ టార్చ్ గుర్తుపై అభ్యర్థి పోతిన రాము ఎన్నికల ప్రచారం

- వర్తకులు, ముఠా కూలీలతో పోతిన రాము భేటీ
- నిన్ను నిన్ను ఎవ్వరినీ వదలను

అనేచందంగా సాగుతున్న జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి ప్రచారంలో పోతిన రాము



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరానికి వ్యాపార కేంద్రాలు కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలత అని, వ్యాపార అభివృద్ధికి జైభారత్ కృషి చేస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు చెప్పారు. తన తండ్రి పోతిన ప్రకాశరావు కాళేశ్వరరావు మార్కెట్లో పని చేశారని, ఇది తనకు గర్వకారణమన్నారు. తమ వ్యాపారాలన్నీ విజయవాడ వన్ టౌన్ లోనే ఉన్నాయని, స్థానికుడినైన తనకు వ్యాపార, వర్తకుల సమస్యలన్నీ తెలుసని పోతిన రాము చెప్పారు. విజయవాడలో సోమవారం ఉదయం వస్త్రలత కార్మికులు, ముఠా కూలీలతో పోతిన వెంకట రామారావు ఇష్టాగోష్టి నిర్వహించారు. ముఠాకార్మికుల సమస్యల పరిష్కారానికి జైభారత్ ముందుంటుందని, ఆర్థిక, ఆరోగ్య సమస్యలతోపాటు, మార్కెట్లో షెడ్ల నిర్మాణం, రెస్ట్ రూమ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ముఠా మేస్త్రీలు చీపుళ్ళ సత్యన్నారాయణ, పిళ్ళా ప్రసాద్ లు తమ ముఠాల మద్దతు పోతిన రాముకే ఉంటుందని భరోసా ఇచ్చారు.

**వస్త్రలతకు పూర్వ వైభవం తెస్తా: పోతిన రాము**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్టీ ద్వారా, ఇతర వ్యాపార పన్నుల ద్వారా అధిక భాగం విజయవాడ వన్ టౌన్ నుంచే వస్తుందని జైభారత్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు చెప్పారు. అలాంటి ఆదాయ వనరు అయిన వన్ టౌన్, వ్యాపార కేంద్రాలు కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలత, కృష్ణవేణి క్లాత్ మార్కెట్, గోల్డ్, ఓల్డ్ గన్నీమార్కెట్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. వర్తక, వ్యాపార, కార్మిక వర్గాల వారి సమస్యలకు తాము జైభారత్ పార్టీ తరఫున పరిష్కారం చేస్తామని పోతిన రాము హామీ ఇచ్చారు. విజయవాడలో వ్యాపార అభివృద్ధికి జైభారత్ కృషి చేస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు చెప్పారు. వస్త్రలతలోని 406 షాపులను పోతిన రాము సందర్శించి, వ్యాపార, కార్మికులను బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటును అభ్యర్థించారు. వస్త్రలత వర్తక సంఘం కార్యదర్శి కొత్త అనిల్ సమక్షంలో ఆయన వర్తకులందరితో ముఖతహ మాట్లాడారు. వర్తకుల సమస్యలన్నీ తనకు తెలుసని, వాటి పరిష్కారానికి జైభారత్ కృషి చేస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం బొడ్డు నోబుల్

బొడ్డు నోబుల్ సమక్షంలో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక.



**కైకలూరు మే 6 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలం మణుగులూరు, కైకలూరు మండలం రామవరం గ్రామంలో పర్యటించి గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం సాధ్యమని తెలియజేశారు. రామవరం గ్రామంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో బొడ్డు నోబుల్ గారు సమక్షంలో జాయిన్ అవ్వడం జరిగింది. గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్. మీ అందరికీ సుపరిచితుడనే మీకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో వచ్చేన తప్ప మరేదీ ఆశించి రాలేదు అని అన్నారు. ఆశతో ఉన్నవారికి అవకాశం ఇస్తే దోచుకొని దాచుకుంటారు తప్ప అభివృద్ధి చేయరు, అదే నాలాంటి ఆశయం అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉన్నవారికి అవకాశం ఇస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు మణుగూరు గ్రామస్తులు ,కార్యకర్తలు రామవరం గ్రామస్తులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొడ్డు నోబుల్ అభిమానులు పాల్గొన్నారు.

## దర్గాను దర్శించుకున్న కర్నూలు ఎమ్మెల్యే ఎండీ హాఫీస్ ఖాన్



**అనుమసముద్రంపేట మే 06 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాను సోమవారం కర్నూలు ఎమ్మెల్యే ఎండి హఫీస్ ఖాన్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు పూజారి జునైద్ సమాధులపై ఉన్న గలేఫ్ వస్త్రాలను బహుకరించి ప్రార్థనలు చేపట్టారు ఈ మేరకు కర్నూలు ఎమ్మెల్యే హాఫీస్ ఖాన్ మాట్లాడుతూ ఏఎస్ పేట లోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు మైనారిటీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు ఈ మేరకు ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు అనంతరం ఏఎస్పేట మండల వైఎస్ఆర్సిపి నాయకులు జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి తదితరులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి వైసిపి నాయకులు సంధాని భాష ఇలియాజ్ షేక్ షేరాజ్ అలీ షేక్ ఖాదర్ బాషా రంతుల్లా కరిముల్లా సాబ్జాన్ రహిమాన్ ముజీర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** టిడిపి జనసేన పార్టీ బలపరిచిన భారతీయ జనతా పార్టీ ఉమ్మడి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ని జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించమని 51,54వ డివిజన్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్( అన్న) పాల్గొన్న ఈ ప్రచారంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు రాజావుల్లా, కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్, అధికార ప్రతినిధి సత్తార్, మరియు మైనారిటీ నాయకులు, టిడిపి బిజెపి జనసేన పార్టీల ముఖ్య నేతలు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెక్ పోస్టు వద్ద తనిఖీల్లో... రూ.10 లక్షలు పట్టివేత



**ఇబ్రహీంపట్నం, మే 6 (వార్తా ప్రభ ప్రతినిధి):**– సరైన రశీదులు లేకుండా కారులో తరలిస్తున్న రూ.10 లక్షల నగదును పోలీసులు పట్టుకున్నారు. గుంటుపల్లి రమేష్ నగర్ చెక్ పోస్టు వద్ద సోమవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణ, ఎస్సై బి.అనూష, ఎస్ఎస్టీ ఇన్ చార్జి ఎం.శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహిస్తున్నారు. చెక్ పోస్టుకు కొంత దూరంలో ఆగిన కారులో నుంచి కంచికచర్లకు చెందిన కొమర నాగేంద్రబాబు నలుపు రంగు బ్యాగ్ తో దిగి రోడ్డు దాటుతున్నాడు. గమనించిన సీఐ, సిబ్బంది అతన్ని పట్టుకుని విచారించారు. కంచికచర్లకు చెందిన జిమ్ బిల్డింగ్ యజమాని జొన్నల రాంబాబు హౌసింగ్ రుణం రూ.10 లక్షలు విజయవాడ ఎస్ బీఐ బ్యాంకులో కట్టేందుకు సహాయంగా ప్రైవేట్ క్యాబ్ లో వెళ్తున్నట్లు వివరించాడు. చెక్ పోస్టు వద్ద పోలీసులు పట్టుకుంటారని భయపడి కారు దిగి వెళ్లమని యజమాని రాంబాబు చెప్పినట్లు తెలిపాడు. నగదుకు సంబంధించి రశీదులు చూపకపోవడంతో సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పంపినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

# పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్.

## –సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు






**జవహర్ నగర్,మే,06:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ పోలీస్ ల అధ్వర్యంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా వారు తమకు నచ్చిన నాయకునికి ఓటు వేయాలన్నారు. ఓటింగ్ రోజు స్వేచ్ఛ వాతావరణాన్ని కల్పిస్తామని,వారిలో మనోధైర్యాన్ని నింపుటకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలు అయిన సాయిబాబా నగర్, వంపు గూడ, ఎల్లారెడ్డి గూడ,మరియు యాప్రాల్ ఏరియా లో కింది బస్తి, మహంకాళి ఆలయం బాపూజీ నగర్ లలో జవహర్ నగర్ సిఐ, ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సీ ఆర్ పీ ఎఫ్ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.

# మే 13 న సైకో పాలనకు ప్రజలు ముగింపు పలకాలి- కేశినేని జానకి లక్ష్మీ

## వాంబే కాలనీ మహిళలతో సమావేశం

## మహిళలకు అండగా మహాశక్తి పథకం



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రబాబు మహిళా పక్షపాతి అని, మహిళల కోసమే మహాశక్తి కార్యక్రమం తెచ్చారని కేశినేని శ్రీదేవి అన్నారు. టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత వాంబే కాలనీలోని 60వ, 64వ, 61వ డివిజన్స్ లలో మహిళలతో సమావేశం నిర్వహించారు. అలాగే 36వ డివిజన్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ మే 13వ తేదీ జరిగే ఎన్నికలతో సైకో పాలనకు ప్రజలందరూ ముగింపు పలకాలని కోరారు. గతంలో ఎన్డీఏతో పొత్తులో ఉన్నప్పటికీ ముస్లిం సామాజిక వర్గంలో ఎవరికి అన్యాయం జరగలేదన్నారు. చంద్రబాబు నాయుడు విజయవాడ, కడపలో హజ్ హౌస్లు నిర్మించటంతోపాటు. రంజాన్ తోఫా కింద సరుకులు అందజేయటం జరిగిందన్నారు..ఇంట్లో పిల్లలను చూసుకోవాలన్నా, పరిశ్రమలను నడపాలన్నా అది మహిళలకే సాధ్యమన్నారు.తగినంత ప్రోత్సాహం అందిస్తే ఏ రంగంలోనైనా మహిళలు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నేరుగా పదిహేను వందల రూపాయలు ప్రతి నెల వారి ఖాతాలోకి జమ చేయాలనే నిర్ణయం గతంలో ఏ రాజకీయ పార్టీ తీసుకోలేదని తెలిపారు. మొదటిసారిగా చంద్రబాబు ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు.. తల్లికి వందనం పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో వారందరికీ ఏడాదికి పదిహేను వేల రూపాయలు జమ చేస్తారని వివరించారు. అలాగే దీపం పథకం కింద మూడు సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం సంకల్పించారని కేశినేని జానకి లక్ష్మీ తెలిపారు అనంతరం బొండా సుజాత మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కు, రాజకీయాల్లో 9% రిజర్వేషన్లు కల్పించిన నందమూరి తారకరామారావు బాటలోనే మహిళాభ్యున్నతికి చంద్రబాబు బాటలు వేస్తున్నారని తెలిపారు. డ్వాక్రా ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారనన్నారు. మరిన్నీ సంక్షేమ పథకాలు, మహిళాభ్యున్నతి కావాలంటే ప్రతి ఒక్కరు వారి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎంపిగా కేశినేని శివనాథ్ ను, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ 54 వ, డివిజనులో వైసీపీ నాయకుల ఎన్నికల ప్రచారం





**విజయవాడ వశ్చిమ వే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా 54వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్ ఆధ్వర్యంలో సోమవారం వించిపేట గాంధీ బొమ్మ సెంటర్ ఆరు పంపులు బాయ్ వీధుల నుండి కొండప్రాంతాల్లో ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం చూసి ఫ్యాన్ గుర్తుకుఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రతి గడపకు వెళుతుంటే ఆసిఫ్ ని మహిళలు వృద్ధులు ఆశీర్వదించి హారతులు ఇస్తూ సన్మానాలు చేశారు. ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. పగటి వేషగాళ్ళు విజయవాడ పశ్చిమ లోనే తిరుగుతున్నారు.ఎన్నికలు దగ్గర పడేకొద్దీ పశ్చిమనియోజకవర్గంపైకి పెత్తందారల ముఠా ఒక్కొక్కటిగా దండయాత్ర చేస్తోంది– బ్యాంకులను మోసం చేసికొల్లగొట్టినడబ్బుమూటలతో వచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. వారు ఎంత దిగజారిపోయారంటే ప్రజలను ఓటు వేయండి అని కోరడం లేదు మీరు డబ్బులు తీసుకుని ఓటు వేయకుండా ఇంట్లోఉండండి అనిచెబుతున్నారు. ఇది ప్రజల హక్కులను కాలరాయడమే. రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడవటమే.– ప్రజలు కూడా ఆలోచించాలి.. ఇవాళ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కునే కాలరాస్తున్న ఈ పెత్తందారులు రేపు మన కర్మ బాగాలేక గెలిస్తే మనకు ఏ ఒక్కహక్కుఅయినఉంటుందా?– ఒక సామాన్యడినైన ఆసిఫ్ ను ఎదుర్కోలేక ప్రజల ఓటు హక్కునే హరిస్తారా? ఎందుకు అంత భయం మీకు? మీకు ఓటమికళ్లముందుకనిపిస్తుందా?.ఇక పశ్చిమ నియోజకవర్గం ప్రజలు చాలా సమస్యలతో ఉన్నారని చెబుతున్న సుజనా చౌదరికి మా పేద ముస్లింల వెనుకబాటుతనం కనిపించ లేదా అంటూ ప్రశ్నలు సంధించారు. నిజంగా సుజనా చౌదరికి చిత్తశుద్ధి ఉంటే, ఆయన చెబుతున్న మాటలు గుండెలోతుల్లో నుంచి వస్తే... సామాజికంగా, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన ముస్లింలకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ కల్పించిన రిజర్వేషన్ ను రద్దు చేయబోమని విజయవాడలోవస్తున్నటువంటి ప్రధానమంత్రి మోడీతో ప్రకటన చేయించండి.– అంతేగాని కాకమ్మ కబుర్లు చెప్పవద్దు. మీ మాయమాటలు నమ్మడానికి, మీరు చెబితే ఓటు వేయకుండా ఇంట్లో కూర్చుని ఉండటానికి పశ్చిమ నియోజకవర్గం ప్రజలు ఏం నీ కంపెనీ ఉద్యోగులు కాదు. మీ వెనక తోక ఊపుకుంటూ తిరగడానికి వస్తున్న గుంట నక్కలు కాదు పశ్చిమ ప్రజలు పేదలే కానీ చైతన్యవంతులు విద్యావంతులు. తమ ఆత్మగౌరవం కలిగినవారు. మీ ఆటలు ఇక్కడ సాగవు. మీరు ఎన్ని కుట్రలు చేసినా మా గెలుపును ఆపలేరు మీ ఓటమిని తప్పించుకోరని ఆషిఫ్ అన్నారు. సుజనా ఇక సూట్ కేసులు సర్దుకో ఢిల్లీ ఫ్లైట్ కని ఆసిఫ్ అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ వహాబ్,అహ్మద్ భాయ్, (చందన్.) క్వాలిటీ ఖాదర్,ఎస్ కె సలీం భాషి,జిఎంసి అల్తాఫ్,నజీర్అహ్మద్,ఈ న్యూస్,శభాషిమన్సూర్.డి శివ, తదితరుల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# పశ్చిమను బిల్డప్ చేస్తా

## నిర్మాణదారుల సమస్యలను పరిష్కరిస్తా

- ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి




**విజయవాడ వశ్చిమ వే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించి భవన నిర్మాణ కార్మికులకు బిల్డర్లకు అండగా ఉంటానని పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏపీ చైర్మన్ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం భవానీపురం ఎస్ కన్వెన్షన్ సెంటర్లో విజయవాడ బిల్డర్స్ కాంట్రాక్టర్స్ – బిల్డింగ్ వర్కర్స్ ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుజనా ముఖ్యఅతిథిగా



హాజరయ్యారు. భవన నిర్మాణదారుల సమస్యలను పరిష్కరించి అసంఘటితరంగ కార్మికులకు అండగా నిలబడతానన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో నిర్మాణరంగం కుదేలైందని మూడు ముక్కలాటతో అమరావతి పనులు నిలిపివేయడంతో కార్మికులు పొట్ట చేత పట్టుకుని పొరుగు రాష్ట్రాలకి వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఐదేళ్ల పాలనలో నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసి పైశాచిక ఆనందం పొందాడన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం కొనసాగించి ఉంటే లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. నిర్మాణరంగం కుదేలవడం వలన బిల్డర్లు డీలాపడిపోయారని కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. టీడీపీ హయాంలో కళకళలాడిన నిర్మాణరంగం ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ ఇసుక స్టీల్ ధరల పెంపు కూడా నిర్మాణాలపై ప్రభావం చూపిందని ధరల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతిని అభివృద్ధి చేసి నిర్మాణదారులను కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వైవి రమణారావు క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రెటరీ రమేష్ అంకినీడు పరుచూరి కిరణ్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ ప్రెసిడెంట్ మండవ వసంత్ ప్రతినిధులు రామకోటయ్య పెనుగొండ సుబ్బారాయుడు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీ సమస్యల హారం

- పెద్దాయన పశ్చిమలో పర్యటిస్తే ఇంకా మేలు
- ప్రత్యేక హోదా, నిర్దిష్ట రైల్వే జోన్ సమస్యలపై మాట్లాడతారా?
- నాడు శంకుస్థాపన చేసి, పదేళ్ళ వరకు నోరెందుకు మెదపలేదు?
- ఆర్థిక నేరగాడి కోసం మీరు ఇంత దూరం వచ్చారా?

**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీ సమస్యల హారంతో స్వాగతం పలుకుతున్నామని, జైభారత్ నేషనల్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు చెప్పారు. దేశానికి ప్రధాని అయి ఉండి, సార్వత్రిక ఎన్నికల సమయంలో విజయవాడ నగరానికి వచ్చి రోడ్ షో చేస్తున్నందుకు ఆయన్ని అభినందిస్తున్నామన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



ఇంత దూరం వచ్చిన ప్రధాని మోదీజీ తమ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తే ఇంకా మేలు జరుగుతుందని, కేవలం బందరు రోడ్డులో రోడ్ షో చేస్తే ఎవరికి ఉపయోగం అని విమర్శించారు. ఇంతకాలం ఆంధ్రప్రదేశ్ ని పట్టించుకోని ఆయన ఇపుడు ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వస్తారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, నిర్దిష్ట రైల్వే జోన్ కల్పించకుండా ఇక్కడిని వచ్చి ఏం లాభమని పోతిన వెంకట రామారావు ఎద్దేవా చూశారు. అమరావతికి స్వయంగా తానే వచ్చి నాడు శంకుస్థాపన చేసి, పదేళ్ళ వరకు నోరెందుకు మెదపలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, అమరావతి రాజధానిపై ప్రకటన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, నిర్దిష్ట రైల్వే జోన్... ఇలా అన్నిసమస్యల్ని పరిష్కరించిన తర్వాతే ఆయన ఇక్కడికి ప్రచారానికి రావాలన్నారు. లేదా కనీసం ఇక్కడిని వచ్చాక ఈ సమస్యలన్నింటినీ ప్రస్తావించాలని డిమాండు చేశారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ రద్దు చేస్తామన్నతర్వాత ఏం ముఖం పెట్టుకుని ఏపీలో, ముఖ్యంగా విజయవాడ పశ్చిమలో ప్రచారం చేస్తారని పోతిన రాము ప్రశ్నించారు. ఇక్కడ ఒక ఆర్థిక నేరగాడికి ఎన్.డి.ఎ. కూటమి నుంచి అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చి, ఆయన కోసం ప్రధాని ప్రచారానికి రావడం ఏమిటని పోతిన రాము విమర్శించారు. మైనారిటీ వర్గాలను మోసం చేసేందుకు అటు కూటమి, ఇటు వైసీపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. అమరావతిపై నాటి నుంచి నేటి వరకు ఒక్కసారి కూడా ఆయన ఏపీ సీఎంతో ఈ సమస్యపై ప్రశ్నించలేదని, ప్రధానిగా తాను చేసిన శంకుస్థాపన మీరెవరు మార్చి, మూడు రాజధానులు చేయడానికి అని ఎన్నడైనా అడిగారా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావుతోపాటు జైభారత్ స్టేట్ లీగల్ ప్రెసిడెంట్ మహంత్ నాయర్, అధ్యక్షుడు రాష్ట్ర కార్యదర్శి రవికిరణ్, రాష్ట్ర కో–ఆర్డినేటర్ పసుపుల సుబ్బరాయుడు, చింతాడ వెంకటేష్, రాయన మణి, ఇమ్రాన్, ఎన్నేటి ఉమా మహేష్, పొన్నం విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిట్టినగసర్ బ్రాంచ్ సిబ్బంది



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత మూడు రోజులుగా ఇంతటి ఎండలో పెన్షన్ల కోసం తమ బ్రాంచ్ కి వస్తున్న వృద్ధులను చూసి చలించిపోయిన ఎస్. బి. ఐ. చిట్టినగర్ బ్రాంచ్ సిబ్బంది మానవతాదృక్పదంతో సోమవారం వృద్దులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి బ్రాంచ్ మేనేజర్ సీహెచ్ సురేష్ బాబు మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా పెన్షన్ల కోసం వస్తున్న వృద్ధులు మరియు లబ్ధిదారులు ఎండ తీవ్రతకు తట్టుకోలేక చాలా ఇబ్బంది పడుతుండడం తాము గమనించి ఎండ తీవ్రత నుంచి కొంతమేర అయినా వారికి ఉపశమనం కలిగించాలని భావించి తమ శాఖకు వచ్చినవారందరికీ చల్లటి మజ్జిగను అందజేసామని తెలిపారు. ఈ జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో కె.విజయ్ కుమార్, పి.అనిత, నబీ మొహమ్మద్, జి. ఉమామహేశ్వరరావు, ఈశ్వరి, ఎన్. లావణ్య, జి లక్ష్మి తదితరులు పాల్గొని తమ సేవలను అందజేశారు.



# సంపద సృష్టించకపోతే రాష్ట్రం అధోగతి పాలే



**నరసాపురం మే 06 (వార్తాప్రభ)** సంపద సృష్టించకుండా అప్పులు చేస్తూ పథకాలు ఇస్తుంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, అందుకు వైసిపి ప్రభుత్వం నిదర్శనం అని బలిజ కాపు సౌత్ ఇండియా కన్వీనర్ దాసరి రాము అన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతకాని విధానాల వల్ల రూ 10 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని ఆయన చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే లాగా ఉంది అన్నారు. ఇంజనీరింగ్, ఉన్నతి చదువులు చదివిన నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు పోయే దుస్థితి ఏర్పడిందన్నారు. పక్క రాష్ట్రాలకు ఇసుకను తరలించి వైసిపి నాయకులు వేలాది కోట్లు దోచుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ మద్యం వ్యాపారంతో కొట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. చీఫ్ లిక్కర్ అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ దుష్ట ప్రభుత్వాన్ని తరిమికొట్టాలన్నారు. రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులు మారాలంటే కూటమిని గెలిపించాలని ఆయన చెప్పారు. జరగనున్న ఎన్నికల్లో జనసేన అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, బిజెపి ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమే పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారు అన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన జనసేన అభ్యర్థి నాయకర్ కు అందరూ అండగా నిలవాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆయన అన్నారు. ముద్రగడ పద్మనాభంకు కాపు సామాజిక వర్గం ఇప్పుడే గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. డాక్టర్లు చిన్నమిల్లి సత్యనారాయణ, మాదంశెట్టి కోటేశ్వరరావు, జనసేన నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వర్ధనపు ప్రసాద్, గుబ్బల మారాజు, పోలిశెట్టి నళినీ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి వలసలు



**ఇబ్రహీంపట్నం మే 06(వార్తా ప్రభ ప్రతినిధి):**–మైలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన పలువురు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ వారికి పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలో చేర్చుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయానికి అందరూ కృషి చేయాలని వారిని కోరారు.ఇబ్రహీంపట్నం తుమ్మలపాలెం గ్రామం ఉపసర్పంచి నండూరి బేబీ గారు, వారి కుటుంబ సభ్యులు, ఇబ్రహీంపట్నం 24వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు వేపాల సునీల్, నల్లమోతు రమేష్, మందా మరియదాసు, మందా రత్నాకర్, గుంజా గోపాలకృష్ణ, పులి రామారావు తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి,నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీలో మహాకూటమి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. మహాకూటమితోనే ఏపీ ప్రగతి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



**అనంతపురం మే 06(వార్తా ప్రభ ప్రతినిధి):** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్. వి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డీపీఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఈనెల 3వతేదీ నుంచి మొదలు పెట్టడం జరిగిందని పేర్కొన్నారు.

## వైసిపిలో చేరిన పెసలదిన్నె గ్రామ టిడిపి నాయకులు



**ఎమ్మిగనూరు,మే 6 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో పెసలదిన్నె సీతారామిరెడ్డి, కురువ వెంకప్ప గార్ల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె గ్రామ టిడిపి నాయకులు ఎ .రాజు, శివ, చాకలి చిన్న పెద్దయ్య, ఏసోబు, ఎ .రవి, ప్రవీణ్, వీరు తో పాటు సుమారు 50 మంది టిడిపి పార్టీని వీడి వైయస్సార్ పార్టీ కాంగ్రెస్ లో చేరడం జరిగింది. వీరిని బుట్టా రేణుక సాదరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పవరం గ్రామంలో కన్నబాబు ప్రచారం..



**కాకినాడ,మే 6 (వార్తాప్రభ) :** స్థానిక భావన్నారాయణపురంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, రాబోయే ఎన్నికల్లో పింక్ బ్యాలెట్ బాక్స్ లోని 1వ నంబర్ లో ఉన్న ఫ్యాన్ గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి, బ్రహ్మరథం పట్టారు.

## పేద ఆర్యవైశ్య కుటుంబాలకు వల్లభనేని గిరి వితరణ



**విస్సన్నపేట,మే 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల లో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఐదు కుటుంబాలకు 50వేల రూపాయలను ప్రవాసాంధ్రుడు వల్లభనేని గిరి ఆర్థిక సహాయం అందజేశారు తిరువూరు నియోజకవర్గ పరిధిలో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారిని ఆదుకునే లక్ష్యంగా గత మూడు మాసాలుగా తమ వంతు చేయూత ఇస్తున్నట్లు ఆయ న చెప్పారు . ఈ కార్యక్రమంలో కుక్కపు నాగేశ్వరరావు, కంభంపాటి బదరీనాథ్, అనుమోలు శివ బాజీ , జూలూరు రాంబాబు వి ప్రభాకర రావు వై సుందర రావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ ... చంద్రబాబు ఆశయాలను నెరవేర్చాలి : మల్లాడి రాజేంద్రప్రసాద్



**కాకినాడ రూరల్,మే 6 (వార్తాప్రభ) :** రాజకీయాలు కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని భావించిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడుతో కలసి ఎన్. డి.ఏ కూటమి చేరారని మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు.సోమవారం తూరంగి పంచాయతీ పగడాల పేట12,13,14వార్డులలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మల్లాడి రాజేంద్ర ప్రసాద్ ఇంటింటా ప్రచారంలో చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడు,మోడీ నాయకత్వాన్ని బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ బ్యాలెట్ నెంబరు 6,ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ బ్యాలెట్ నెంబరు 9 గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు పగడాల పేటలో ఉన్న ప్రతీ సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ద్వారా తీరుస్తానని ముఖ్యంగా మన మత్స్య కార సమస్యలపై దృష్టి సారించాబోతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు వేటుకూరి నాగమణి, టీడీపీ గ్రామ కమిటీ సెక్రటరీ గరికిన పెద్ద రాజు, మద్దు శ్రీనివాసరావు,బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ గంటసాల గోవిందరాజు, చోడిపల్లి గంగ,చొక్కా సత్తిబాబు, సూరాడ శ్రీను ఓసుపల్లి దానయ్య, మాదా రాజు, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయితో వైసిపి నాయకులు..



**నెల్లూరు,మే 6 (వార్తాప్రభ) :** నెల్లూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి విజయ సాయి రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైసీపీ నేతలు కలిశారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ విషయాలపై సమగ్రంగా మాజీ శాసనమండలి సభ్యులు జూపూడి ప్రభాకర్ రావు, రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇంచార్జ్ బొట్లా రామారావు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణమ్మ, కందుకూరు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పువ్వాడ రమణయ్యలు విపులంగా చర్చించారు విపులంగా చర్చించారు.

## పల్లె పల్లెల్లో పంతం నానాజీకి జై అంటూ కథం తొక్కిన ప్రజలు

- అశేష ప్రజల ఆదరణ మధ్య ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ రోడ్డు షో





**కాకినాడ రూరల్,మే 6 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం చీడిగ గ్రామం జనసేన,బీజేపీ తెలుగు దేశం పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భారీ రోడ్డు షోలో ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.నానాజీ ప్రచార వాహనంపై నుండి అభివాదం చేస్తూ ఓటరులను వారి అతిపవిత్రమైన ఓటును గాజు గ్లాసు గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించిన కాకినాడ రూరల్ నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ).దీంతో గ్రామస్థుల నుండి విశేష ఆదరణ లభించింది.దాదాపు విజయం ఖాయమని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.ప్రచారంలో పాల్గొన్న జనసేన, తెలుగు దేశం,భాజపాల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్దే లక్ష్యం ఉప్పాల రాము



**కృత్తివెన్ను,మే 6 (వార్తాప్రభ) :** మండలంలో సోమవారం జరిగిన వైఎస్ఆర్సిపి రోడ్ షోలో పెడన నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము మండల ప్రజలతో మమేకమయ్యారు. వీధి వీధిలో, వాడవాడలో మహిళా మణులు హారతులతో ఆహ్వానం పలికారు. రోడ్ షోలో పాల్గొన్న ఆయన ఓటర్ల తో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో తమ విజయానికి ప్రధాన కారణాలు అవుతాయని, తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం, ఏదో ఒకరకంగా లబ్ధి పొందిందని, ఏ బేధంతోను తమ ప్రభుత్వం పనిచేయలేదని ఆయన ప్రస్తావించారు. అదే రీతిగా పెడన నియోజకవర్గం లో ప్రతి గ్రామ పంచాయితీకి నిధులను విడుదల చేసి, ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామాలను అభివృద్ధి పరచామని, ప్రతి గ్రామంలోనూ మంచినీటి సదుపాయానికిచర్యలు తీసుకున్నామని, వాటర్ ట్యాంకులను నిర్మించి, సంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే ఇంకా నీటి సదుపాయం అందని చిన్నచిన్న వీధుల్లో కూడా మంచినీటి ఎద్దడి లేకుండా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాక అంతర్గత సిసి రోడ్లను గ్రామాల్లో నిర్మించడం జరిగిందని, చాలాచోట్ల నాడు నేడు ద్వారా ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ ఆసుపత్రులను, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రజల అవసరాలు తీర్చామని, ఈ రీతిగా పెడన నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచిన తర్వాతే, గ్రామాల్లో వివిధ ప్రజాప్రయోగ కార్యక్రమాలు చేసిన తర్వాతే తాను ఇప్పుడు ఓట్లు అడుగుతున్నానని, తాను చేసిన మంచిని,కృషిని, గుర్తించి తనకూ, మరియు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ కు ఓట్లు వేసి తమ ఇద్దరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. మీకు పనులు చేసి పెట్టినతర్వాతే ఓట్లు అడుగుతున్నాను అది మనసులో పెట్టుకుని నన్ను గెలిపించండి అంటూ ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ రోడ్ షో ఉదయం గుడిదిబ్బ గ్రామం నుంచి మొదలై, కృత్తివెన్ను పల్లిపాలెం ఒంటిల్లు, కృత్తి వెన్ను, వాలంక, పీతలావా, కొమాళ్ల పూడి, నీలిపూడి, మునిపెడ తదితర గ్రామాలలో భారీ ర్యాలీగా బయలుదేరి ఆయా గ్రామాలను పర్యటించి మరోసారి వైసీపీని గెలిపించాల్సిందిగా కోరారు. ఈ రోడ్ షోలో ప్రతి గ్రామంలోనూ ఆయనకు ఘన స్వాగతం లభించడం విశేషం. ఈ విజయీభవ ప్రచార యాత్రలో పెడన నియోజకవర్గం పరిధిలో గల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు బ్రహ్మరథం పట్టారు.

## మధుమేహం గర్భిణీ స్త్రీలకు అవగాహన

**తిరుపతి,మే 6 (వార్తాప్రభ) :** ఫుడ్ సైన్స్ న్యూట్రిషన్ మరియు డైటెటిక్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మరియు మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల సంయుక్త ఆర్గనైజింగ్ తో జెస్టేషనల్ డయాబెటిస్ మెల్లిటస్ పై న్యూట్రిషన్ మరియు డైట్ అవగాహన కార్యక్రమం సోమవారము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడిన ప్రిన్సిపాల్ గర్భధారణ సమయంలో గర్భిణీలు, ఆరోగ్యంపై చాలా శ్రద్ధగా ఉండాలని, అదే కొంతమంది గర్భధారణ సమయంలో మధుమేహం వ్యాధి మీద అవగాహన లేకపోవడంతో పుట్టిన బిడ్డ కూడా మధుమేహం సోకే అవకాశాలు ఎక్కువ ఉన్నందువలన అవగాహన కార్యక్రమాన్ని ప్రసూతి వైద్యశాల నందు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం హోం సైన్స్ విభాగం నుండి అధ్యాపకులు మరియు విద్యార్థులు గర్భిణీ స్త్రీలకు వారు తీసుకుంటున్న ఎలాంటి ఆహారం అయితే అవసరమవుతుందో దానికి సంబంధించిన విషయాలను గర్భిణీ స్త్రీలకు వివరించడానికి ఇక్కడ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ కు పౌష్టిక ఆహారాలు ఎంతో అవసరమని , గర్భధారణ సమయంలో మధుమేహం సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తినవలసిన కూర గాయలు పండ్లు దినుసులను,విరివిగా తీసుకొని మధుమాహం వ్యాధికి గురికాకుండా తల్లి ఆరోగ్యము, బిడ్డ ఆరోగ్యము జాగ్రత్తగా చూసుకుంటూ సంపూర్ణ ఆరోగ్యముతో జీవించాలని ఆయన తెలిపారు.ప్రసూతి వైద్యశాల సూపెరిటెండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ సమావేశమైన గర్భధారణ గర్భిణీలకు ప్రసూతి వైద్యశాల నుండి కృతజ్ఞతలు తెలియపరుస్తూ. నా ఆరోగ్యం నా చేతిలో నే, అనే విధంగ గర్భధారణ సమయంలో సహజంగా గర్భిణీ స్త్రీలు, జింక్, విటమిన్ సి,ప్రోటీన్స్, మొదలగు ఆహార పదార్థాలు తీసుకోవడంలో కొంతవరకు అవగాహన లోపుతో ఉండడం వలన వారికి మధుమేహం వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయిన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ , మరియు మల్టీసెప్లరీ రీసెర్చ్ యూనిట్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ కిరీటి, డాక్టర్.మధుసూదన్, ప్రసూతి వైద్యశాల సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ ఆర్ ఆర్ రెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ స్రవంతి, ఎస్వీ విశ్వవిద్యాలయం హోమ్ సైన్స్ విభాగం నుండి ప్రొఫెసర్ కోలా మంజుల, డాక్టర్ ఝాన్సీ, ప్రసూతి ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ వీరకిరణ్ పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి - నరేందర్ సింగ్ బాలి

- పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించిన నరేందర్ సింగ్ బాలి





**మైలవరం,మే 6 (వార్తాప్రభ) :** అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని మైలవరం,నందిగామ,జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి ఎన్నికల సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన మైలవరం నియోజకవర్గం మైలవరం మండలంలో ని మైలవరం, పుల్లూరు, వెల్వడం, గణపవరం, చంద్రాల గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.విద్యుత్తు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, షామియానా వసతులను సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోమని బిఎల్ఓ లను ఆదేశించారు.అధిక శాతం పోలింగ్ జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవాల ని ఆదేశించారు.అనంతరం మైలవరం లోని లకిరెడ్డి లక్ష్మి రెడ్డి ఇండోర్ స్టేడియం లో ఉన్న ఈవీఎం మాక్ పోల్ సెంటర్ , లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎలక్షన్ స్టాఫ్ శిక్షణా తరగతులను, పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఆయన పరిశీలించారు.

## సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ కూటమి అభ్యర్థి ని గెలిపించండి-వసంత శిరీష

- జి.కొండూరు లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన శిరీష



**జి.కొండూరు,మే 6 (వార్తాప్రభ) :** సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ కూటమి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి వసంత శిరీష కోరారు.మండల కేంద్రమై న జి.కొండూరు గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఎస్సీ ఏరియా సినిమాహాల్ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం ఆమె స్థానిక తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి కీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకు లు, బీజేపీ,జనసేన పార్టీల పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధిని చూసి మోహిత్ రెడ్డికి ఓటు వేయండి

### పనపాకంలో ఇంటింట ముమ్మరంగా ప్రసారం



**చంద్రగిరి,మే 6 (వార్తాప్రభ) :** అభివృద్ధిని చూసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని స్థానిక నాయకులు వైస్ ఎంపీపీ వెంకటరత్నం,జూ పార్క్ డైరెక్టర్ మణియాదవ్, పానేటి చెంగల్రాయులు,అన్నారు. సోమవారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ గడ్డకింద పల్లి,తూర్పుపల్లి, బోడిగుట్టవారి పల్లి,గ్రామాలలో పెద్ద ఎత్తున మోహిత్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే గా నిలబడుతున్నాడు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఏడ్లతరబడి అభివృద్ధికి నోచుకోని గడ్డక్రిందపల్లెలో జాతీయ రహదారినుంచి గ్రామంలో నికి సిసిరోడ్డు,గ్రామంలో రెడ్డెప్పనాయుడు ఇంటి నుంచి ప్రకాష్ ఇంటివరకు సిసి రోడ్డు నిర్మిచామన్నారు. అదేవిధంగా తూర్పుపల్లె లో జాతీయ రహదారి నుంచి గ్రామంలోనికి సిసి రోడ్డు, గ్రామంలో సిసి రోడ్డు, శ్మశానవాటిక సమస్య పరిష్కారం చేశామన్నారు. బోడిగుట్టవారిపల్లె సిసి రోడ్డు,15లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరు అయ్యిందన్నారు. పనపాకం పంచాయతీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 11 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నుంచి గ్రామాలలోకి సిమెంట్ రోడ్లు, గ్రామాలలో వీధులు,సందులకు సిమెంట్ రోడ్లు,సమావేశ మందిరం, ఆర్వో ప్లాంట్లు,రచ్చబండలు, త్రాగునీటి బోర్లు,పైప్ లైన్లు,అనేక కార్యక్రమాలు చేసామన్నారు. నిధులు మంజూరైన ఎన్నికల కోడ్ వలన చేయలేకపోయామన్నారు. ఎన్నికలైన తక్షణం పంచాయతీలో నిలిచిపోయిన 50 లక్షల రూపాయల పనులను చేస్తామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు.పంచాయతీలో మోసపూరిత మాటలతో ఓట్లు రాబట్టాలని చూస్తున్నారని ఇలాంటి మోసపూరిత మాటలను మీరు నమ్మొద్దండి మీ గ్రామం అభివృద్ధి చెందింటేనే చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు.రానున్న ఎన్నికల్లో మోహిత్ రెడ్డి భారీ మెజారిటీతో చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలుస్తున్నాడని ఇందులో ఎవరికి అనుమానం అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సిహెచ్ రెడ్డప్ప, గసాగోపాల్, నాగభూషణం,చిట్ట,గోపి,అమాస భాస్కర్,ఆనంద, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆస్తి కాజేయటానికి జగన్ ప్రణాళిక అది ప్రజలు గమనించాలి - మాజీ మంత్రి కొలుసు పార్థసారథి







**నూజివీడు, మే 6 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం తోటపల్లి,సింగన్నగూడెం గ్రామాలలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సారథి మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీన జరగబోవు ఎన్నికల్లో నూజివీడు అభ్యర్థిగా తాను,ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్ తెలుగుదేశం, బీజేపీ, జనసేన అభ్యర్థులుగా పోటీ చేస్తున్నామన్నారు. అందరి ఆశీర్వాదాల కోసం అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అఖండ విజయాన్ని ప్రసాదించాలని ప్రజలను కోరారు. జగన్ రెడ్డి చెబుతున్నాడు నా ప్రభుత్వం మూలంగా, నా మూలంగా లబ్ధి చేకూరి ఉంటే ఓటు వేయమని అడుగుతున్నారన్నారు.ప్రజలకు లబ్ది జరిగిందో, నష్టం జరిగిందో లెక్కలతో సహా ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు పిడుగులాంటి జీవో ని తీసుకొచ్చారనీ, ఈ ముఖ్యమంత్రి ల్యాండ్ టైటిల్ యాక్ట్ ఎంత ఘోరమైన యాక్ట్ అంటే ఆ నాడు హిట్లర్ కూడా ఇలాంటి జీవో ని పెట్టుండరన్నారు.నియంతృత్వం అయిన జీవో, ఏ ప్రభుత్వం అయిన సరే ప్రజలకు భరోసా కలిగించి, సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించాలా నిర్ణయాలు తీసుకోవాలి గానీ, భయం వేసే, భయభ్రాంతులను చేసే నిర్ణయాలి ఏ ప్రభుత్వం కూడా తీసుకోదన్నారు. కానీ ఈ ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ అని మనం సంవత్సరాలు కష్టపడి ఒక్కొక్క రూపాయి పొగుచేసుకుని, తినో తినకో ఆస్తిని సామకూర్చుకుని రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఒరిజినల్ దస్తావేజులు వాళ్ళు పెట్టుకుని, జీరాక్స్ కాపీలు మనకిస్తున్నారన్నారు.. జీరాక్స్ కాపీల వల్ల ఏమైనా ఉపయోగం ఉందా, పొట్లాలు కట్టడానికి తప్పా అని సారధి ప్రజలకు వివరించారు. అదేవిధంగా కుటుంబ సభ్యుల మధ్య భూముల వివాదాలు కాని, భూమి సర్వే వివాదాలు వచ్చిన ఏం.ఆర్. ఓ .దగ్గరకో ఆర్.డి. ఓ . దగ్గరకో వెళ్తామనీ, కాని ఏం.ఆర్. ఓ.,ఆర్.డి. ఓ.లతో సహా స్థానిక కోర్టులకు అధికారం లేకుండ ఈ ప్రభుత్వం నియమించే ఒకే ఒక్క అధికారికి అన్ని అధికారాలు సమగ్రింపచేయటం దారుణమన్నారు. ఆ అధికారి ఎది ఫైనల్ చేస్తే అదే ఫైనల్ అన్నట్టుగా ఆ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. అసలు ఒరిజినల్ దస్తావీజులు వాళ్ల దగ్గర ఉంచుకోవలసిన అవసరం ఏంటి అని సారథి ప్రశ్నించారు. కావున అందరు ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని ప్రజలను కోరారు...ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాకూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు గ్యారంటీ -తెదేపా కూటమి అభ్యర్థి వసంత

● చిననందిగామ, భీమవరప్పాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం





**జి.కొండూరు,మే 6 (వార్తాప్రభ) :** మహాకూటమి అధికారం లోకి వస్తే పేదలందరికీ సూపర్ సిక్స్ పథకాల గ్యారంటీ గా అమలు చేస్తామ ని మైలవరం తెదేపా మహాకూటమి అభ్యర్థి,స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జి.కొండూరు మండలంలోని చిననందిగామ, భీమవరప్పాడు గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పేదలకు పింఛన్ సొమ్మును రూ.4వేలకు పెంచి అందజేస్తామన్నారు.టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే 18 ఏళ్ళ నుంచి 50 ఏళ్ల లోపు మహిళలకు నెలకు 1500 రూపాయల చొప్పున అందజేస్తా మని తెలిపారు.అమ్మకు వందనం పథకం కింద చదువుకునే బిడ్డలు ఉన్న తల్లులకు రూ.15 వేలు చొప్పున ఇస్తామని, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని అన్నారు. మహిళ లకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలియజేశారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. మహిళలు అందరూ చైతన్య వంతులై ఏపీలో మహాకూటమికి సంపూర్ణ మద్దతు ఇచ్చి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఏపీలో జగన్మోహన్ రెడ్డి సారధ్యలోని వైసీపీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమరావతి రాజధాని ని సర్వనాశనం చేసిందన్నా రు.చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా ఈ ప్రాంతానికి పూర్తి గా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా మైలవరం నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నా రు.వేరే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తను నిధులు తీసుకొచ్చి మైలవరం నియోజకవర్గం లో అభివృద్ధి పనులు పూర్తి చేశానన్నారు.అభివృద్ధితో కూడిన సంక్షేమం తెలుగుదేశం పార్టీ మహాకూట మితోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై మే 13వ తేదీన జరుగుతున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి నన్ను గెలిపించాలని వసంత కృష్ణప్రసాద్ ఓటర్ల ను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ చూపిన దారిలో నేను.. వైసీపీ ప్రభుత్వం నడుస్తున్నాయి..

● గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మందిరంలో.. ఆర్యవైశ్య సంఘీయుల ఆత్మీయ సమావేశం.. ● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాని సమక్షంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆర్యవైశ్య సంఘ పెద్దలు..




**గుడివాడ,మే 6 (వార్తాప్రభ) :** స్థానిక వాసవీ చౌక్ వద్ద గల ఆర్యవైశ్య కల్యాణ మందిర ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘీయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కల్యాణ మందిర ప్రాంగణంలోని ఆర్యవైశ్య సంఘ పెద్దలు స్వర్గీయ శేగు వెంకటేశ్వర్లు తదితర ప్రముఖుల విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆర్య వైశ్య సంఘ పెద్దలు ఎమ్మెల్యే కొడాలి నానికు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని సమక్షంలో 35మంది ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం సభలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ గెలవాలనే కాంక్షతో టిడిపి కుట్ర పూరిత ఆరోపణలు చేస్తుందని, వాటిని ఆర్యవైశ్య సోదరులు నమ్మవద్దని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్య కమ్యూనిటీని ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో నేను ఎప్పుడు చేయలేదని కొడాలి నాని అన్నారు.ఆర్యవైశ్య కళ్యాణమందిరం పునర్ నిర్మాణం జరుగుతున్న దృష్ట్యా... ఈశాన్యంలో ఉన్న డస్ట్ రూమ్ తొలగించాలన్న సంఘ పెద్దల విజ్ఞప్తి మేరకు.... డస్ట్ రూమ్ మూసేశామని త్వరలో తొలగిస్తామని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియజేశారు. పెదమల్లు ఆంజనేయులు చనిపోవడానికి కారణం దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్న.. యలవర్తి శ్రీనివాసరావునేని, ఆయన చేసిన మోసానికి ఆంజనేయులు బలి అయ్యాడని కొడాలి నాని ఆరోపించారు. చైర్మన్ గా ఉన్న సమయంలో యలవర్తి శ్రీనివాసరావు దొంగ మాటల చెప్పి బంటుమిల్లి రోడ్డును విస్తరణ చేసి... అక్కడ ఉన్న ఆర్యవైశ్యులకు రూపాయి కూడా రాకుండా చేసిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఆర్యవైశ్యులకు సేవ చేయడం పదిమందికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు ఉంటారనీ, గుడివాడలో ఆర్యవైశ్యులకు రాజకీయంగా ఎటువంటి ఇబ్బందులు పెట్టమని మాట ఇస్తున్నానని కొడాలి నాని పేర్కొన్నారు. సంఘీయులందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కొడాలి చిన్ని, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, వైసీపీ నాయకులు దుద్దు చిన్నా, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, కొత్తూరు లక్ష్మీనారాయణ, తాడిపర్తి సునీత, జిల్లా సుధారాణి, నూకల శివ జ్యోతి, జిల్లా రఘుబాబు, గుడివాడ ఆర్యవైశ్య సంఘం పెద్దలు పోకూరి మోహనరావు, శేగు రామారావు, తాతా రజనీకుమారి, గాదె మోహన్ బాబు, పెదమల్లు బాబ్జి మరియు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంగీయులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు.. సీఎం జగన్ ఎనలేని కృషి : వైసీపీ శ్రేణులు



**గుడివాడ,మే 6 (వార్తాప్రభ) :** గుడివాడ ఆఫీసర్స్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో యూత్ ఫర్ చేంజ్ సంస్థ వ్యవస్థాపకుడు, ఆప్ పార్టీ నాయకులు చోరగుడి నితీష్ చంద్ర మరియు పెద్ద సంఖ్యలో యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశి భూషణ్, కొడాలి చిన్ని, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీలు నితీష్ చంద్ర మరియు సంస్థ సభ్యులకు పార్టీ కండువాలు కప్పి వైసీపీ లోకి ఆహ్వానించారు. గుడివాడలో కొడాలి నాని గెలుపుకు తామంతా కృషి చేస్తామని, పార్టీలో చేరిన యువత పేర్కొన్నారు. యువతలో స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు సీఎం జగన్ చేస్తున్న కృషి ఎనలేనిదని పార్టీలో చేరిన నితీష్ చంద్ర కొనియాడారు. యువత అభ్యున్నతికి సీఎం జగన్ చేస్తున్న కృషికి ఆకర్షితులమై వైసీపీలో చేరుతున్నామని నితీష్ చంద్ర మరియు పార్టీలో చేరిన యువత పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుక్కిపాటి శశిభూషణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత భవిష్యత్తుకు సీఎం జగన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఉన్నత విద్యలో ప్రోత్సహించడంతోపాటు, విద్యావంతులకు లక్షలాది ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని శశిభూషణ్ అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభంజనం విస్తుందనీ జగన్ సీఎం కావడం తథ్యమన్నారు. దేవుడు ఆశీస్సులు, ప్రజలదయా సహకారాలతో ఎమ్మెల్యే కొడాలి నాని భారీ మెజార్టీ గెలిచి తిరిగి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. యూత్ ఫర్ చేంజ్ సభ్యులు ఉదయ్ కిరణ్, రాజేష్, నాని, మణిదీప్, నిఖిల్ చంద్ర, సన్నీ, శ్యామ్, శివ, నూర్, సురేష్, ప్రేమ్, మహేష్, అభినయ్, శంకర్ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

# ఘనంగా జరిగిన సీనియర్ మాజీ కౌన్సిలర్, గుడివాడ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం పుట్టినరోజు వేడుకలు

● పట్టణంలోని పలు ప్రాంతాల్లో.. 6వేల లీటర్ల మజ్జిగ పంపిణీ చేసిన మిత్రులు, అభిమానులు.. పార్టీల కతీతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వివిధ పార్టీల నేతలు..




**గుడివాడ,మే 6 (వార్తాప్రభ) :** సీనియర్ మాజీ కౌన్సిలర్, గుడివాడ పండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు గోకరకొండ బలరాం పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు మరియు మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు పెద్ది కిషోర్, పిడుగు గోపి, విజ్జి కృపారావు తదితర నాయకులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన బలరాం చిరు వ్యాపారులకు కాటన్ టవల్స్ పంపిణీ చేసి, బాటసారులకు మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం నెహ్రూ చౌక్ సెంటర్ వద్ద వాడరేవు రఘు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ వైసీపీ నాయకుడు సింగిరెడ్డి గగారిన్ ఆధ్వర్యంలో నీలా మహల్ రోడ్డులో ఏర్పాటు చేసిన మజ్జిగ శిబిరాన్ని ప్రారంభించిన బలరాంను గగారిన్, వైసీపీ నేత మోహన్ లు సత్కరించారు. అనంతరం బరోడా బ్యాంక్ వద్ద టిడిపి నాయకుడు చిత్తజల్లు సుబ్రహ్మణ్యం, ఎర్రబద్ది సెంటర్లో జనసేన నాయకుడు ఏలూరు వీరయ్య, కంకిపాడు రోడ్డులో టిడిపి నేత పంద్రాజ సాంబయ్య ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాలను గోకరకొండ బలరాం ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్లో అభిమానులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన బలరాం బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. జీవిఆర్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా నిరంతరం పదిమందికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న బలరాం భగవంతుని ఆశీస్సులతో ప్రజా సేవలో మరింత ముందుకు పోవాలని వివిధ పార్టీల్లో ఉన్న ఆయన మిత్రులు ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా తన పుట్టినరోజు సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించిన మిత్రులు అభిమానులకు బలరాం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు జోగా బాలకృష్ణ, కొడాలి వినోద్, గోకరకొండ హరినాథ్, పలువురు మిత్రులు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ఓట్లు వైసీపీకి పడవని.. ఖరా ఖండిగా తేల్చిచెప్పిన ఆర్యవైశ్య సంఘం నేతలు

● గుడివాడ ప్రజావేదికలో ఆర్యవైశ్యుల విలేకరుల సమావేశం.. ఎంఎల్ఏ మాట్లాడే మాటలు అన్ని అవాస్తవాలు.. బంటుమిల్లి రోడ్ విస్తరణలో వైశ్యులకు ఒరిగింది ఏమిటి ? చెత్తను డంప్ చేసినప్పుడు లేని ప్రేమ.. ఎన్నికలు అనగానే పుట్టిందా.. !



**గుడివాడ,మే 6 (వార్తాప్రభ) :**స్థానిక వాసవీ చౌక్లో గల ఆర్యవైశ్య కళ్యాణ మందిరంలో ఆదివారం జరిగిన వైఎస్సార్ సీ.పీ. ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఏ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్ని అవాస్తవాలు మాట్లాడారనీ తెలుగుదేశం వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్ మండిపడ్డారు. సోమవారం ఉదయం స్థానిక ఏలూరు రోడ్ టిడిపి కార్యాలయం 'ప్రజావేదిక'లో జరిగిన విలేకరుల సమావేశంలో గోకవరపు సునీల్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఓట్లు వైసీపీకి పడవని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. అలాగే బంటుమిల్లి రోడ్డు విస్తరణలో నష్టపోయిన ఆర్యవైశ్యులను ఏ విధంగా ఆదుకున్నారో తెలియజేయాలన్నారు. కనీసం మంచినీళ్లు లేకుండ చేశారన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మందిరం ప్రక్కన చెత్తను డంప్ చేసుకునేందుకు ఏర్పాటు చేసినప్పుడు ఆర్యవైశ్యులపై ప్రేమ ఏమైపోయిందని విమర్శించారు. ముఖ్యంగా రూపాయి రూపాయి దాచుకుని బిడ్డల భవిష్యత్తు కొరకు లింగవరం దగ్గర భూములు కొనుగోలు చేసుకున్నప్పుడు, ఏడు ఏనిమిది వారికీ చెందిన భూముల్ని వైసీపీ నేతలు దౌర్జన్యంగా లాక్కోలేదా అని ప్రశ్నించారు. వెనిగండ్ల రాము ఆస్తులపై ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. వైసీపీ నేతలను ముందు నుంచి నష్టపరుస్తున్నారనీ ఆరోపించారు. ఆర్యవైశ్య కళ్యాణ మందిరం వద్ద గోడ ఎందుకు కట్టారు అని సునీల్ ప్రశ్నించారు. ఈ విషయమై అధికారులు వివరణ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులను గతంలో ఏ ప్రభుత్వము ఇంతగా దగా చేయలేదు అని, అటువంటి పార్టీకి ఆర్యవైశ్యులు ఏ విధంగా అండగా ఉంటామని అనుకున్నారు ? టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులకు చెందిన వాసవీ కన్యకా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారంగా ప్రకటిస్తామని చెప్పిన నేపథ్యంలో ఆర్యవైశ్యులు అందరూ హర్షం ప్రకటిస్తున్నారనీ అన్నారు. అంతే గాకుండ వైశ్యకార్పోరేషన్ ద్వారా అనేక మందికి నిధులు మంజూరు చేసి ఆర్యవైశ్యులకు అండగా ఉంటామనీ చెప్పారన్నారు. ఈ సమావేశంలో నాయకులు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), మాజీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొత్త మురళీకృష్ణా, తిరువీధుల వెంకట సుబ్బారావు, పరిశి వెంకటేశ్వరరావు, బెజవాడ బాజీ, కొల్లిపర పవన్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి టీడీపీ ప్రాధాన్యం -మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి

**గుడివాడ,మే 6 (వార్తాప్రభ) :** టిడిపి అసెంబ్లీ అభ్యర్థి వెనిగండ్ల రాముకి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరీకి మద్దతుగా గాజు గ్లాసు గుర్తుపై సైకిల్ గుర్తుపై ఓట్లు వేయమని సోమ వారం 11వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు గారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ టీడీపీ విజయం ప్రజలు ఎప్పుడో నిర్ణయించారనీ, త్వరలోనే టీడీపీ పాలన ప్రారంభమౌతుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సయ్యద్ జబీన్, షేక్ కరిముల్లా, పట్టపు చిన్న, నూర్జహాన్, చాను, భాగ్యం, పర్వీన్, అఫ్రోజ్, సాయి, బాజీ షరీఫ్, సలీం, మున్న, జాఫర్, మన్సూర్, మోమిన్, భాషి, వలి, ఇర్ఫాన్, ఖాసిం, రబ్బానీ, సుబాని, మహమ్మద్ రఫీ, జనసేనా నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, శాయన రాజేష్, కోసూరి ఆంజనీయులు, వాసా నవీన్, సుంకర వెంకటేశ్వరరావు, అక్కల నరేష్, సీతాల సుభాషిణి, నల్లీ భవాని, కనక దుర్గ, గేదల కళ్యాణి, బేవారా వంశీకృష్ణ, లీలా కృష్ణ, పడాల హేమంత్, సేనపతి వినోద్, వల్లూరి బాలాజీ మరియు జనసైనికులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పండి..

● టిడిపి మాజీ వైస్ ఎంపీపీ రఘుపతి స్వామి..



**నందవరం,మే 6 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అదేశాలమేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోవ-ువారం రోజున నందవరం మండలం లోని కనకవీడు గ్రామంలో ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలు విచారిస్తూ గత వైస్సార్సీపీ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి ప్రజలసొమ్మును ఏవిధంగా దోచుకున్నారో వారికి అర్థమైయ్యేలా వివరిస్తూ మరి తెలుగుదేశం పార్టి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను మరియు క్రొత్తగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు యెక్క ఉపయోగాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నందవరం మండల వైస్ ఎంపీపీ కే రఘుమూర్తి స్వామి వారు మాట్లాడుతూ ప్రభుత్వం వల్ల ఐదేళ్లు రాష్ట్రం ప్రజలు ఎన్నో ఎన్నో ఇబ్బందులన్ని తొలగిపోతాయన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం కచ్చితంగా అందుతుందని సంక్షేమొక్కటే కాకుండా అభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి పెడుతుందన్నారు వైకాప్ ఐదేళ్లలో ఒక ప్రభుత్వం ఉద్యోగం కూడా ఇవ్వలేదని నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షంచదగ్గ విషయం అన్నారు. అలాగే దూర ప్రాంతాల్లో చదువుకునే యువత అచ్చుల కోసం 3000 నిరుద్యోగ భర్తీ ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు మహిళకు ఉచితంగా మూడు సిలిండర్లు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం మహిళకు ఎంతో ఉపయోగకరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో సోమవారం సాయంత్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్.గ్రామంలో మహిళలు కృష్ణ ప్రసాద్ కు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

-విజయవాడ రూరల్, మే 6 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188